PRESS CLUB OF WORKING JOURNALISTS
NATIONAL PRESS DAY
9TH FOUNDATION DAY CELEBRATION
FIRST STATE CONVENTION
CONFERENCE & AWARD CEREMONY
ORGANISED BY
PRESS CLUB OF WORKING JOURNALISTS
TELANGANA UNIT
14 NOVEMBER 2026 •
HYDERABAD, TELANGANA
4 to 8 pm
Khaja Shaukh Hall, Urdu Maskan
Opposite Chowmahalla Palace, near Khilwat,
Mahboob Chowk, Hyderabad

హైదరాబాద్ టైమ్స్

ప్రతి వార్త సంచలనం



హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 279 శనివారం 14 నవంబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

2026 ఆర్థిక సంవత్సరంలో అమెరికాలో రికార్డు స్థాయిలో వలసదారుల అరెస్టులు

సుమారు 4.83 లక్షల మందిని దేశం నుంచి బహిష్కరించిన 'ఐస్' ఏజెన్సీ
ఇది 'ఐస్' 23 ఏళ్ల చరిత్రలోనే అత్యధికమని
హోంల్యాండ్ సెక్యూరిటీ వెల్లడి
ట్రంప్ ప్రభుత్వ కఠిన విధానాల వల్లే ఇది సాధ్యమైందని అధికారుల ప్రకటన



2

33 ఏళ్లుగా ఎన్విడియా సీఈఓగా ఉన్న జెన్సన్ హువాంగ్ రాజీనామా

4.5 ట్రిలియన్ డాలర్ల విలువైన కంపెనీని వీడిన వ్యవస్థాపకుడు
వ్యక్తిగత వ్యవహారం జాతీయ భద్రత అంశంగా మారడంతో పెరిగిన ఒత్తిడి
తాత్కాలిక సీఈఓగా కోలెట్ క్రెస్ నియామకం, కొత్త సీఈఓ కోసం అన్వేషణ


2

హైదరాబాద్‌లో పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ ఏర్పాటుకు ప్రతిపాదన

- ఏడాదిలోగా తొలి దశను పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం
- ఐటీ కారిడార్ సహా నాలుగు కీలక మార్గాల్లో నిర్మాణం
- మెట్రోకు అనుబంధంగా లాస్ట్ మైల్ కనెక్టివిటీ పెంచడమే లక్ష్యం
- ట్రాఫిక్ రద్దీ, కాలుష్యం తగ్గించడంలో కీలక పాత్ర అంచనా



హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించి, ప్రజా రవాణాను మరింత మెరుగుపరిచే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. నగరంలో పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (పీఆర్‌టీఎస్) ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారు. గురువారం జరిగిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో ఈ ప్రాజెక్టు పై అధికారులకు ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. డిసెంబర్ నాటికి టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి, ఏడాదిలోగా తొలి దశను అందుబాటులోకి తీసుకురావాలని సీఎం గడువు విధించారు. – మిగతా 2లో

రాహుల్ గాంధీ పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తప్పబట్టిన పొన్నం ప్రభాకర్



పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క గ్రూప్-1 నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని విమర్శ
కాంగ్రెస్‌కు హామీలు ఇవ్వడమే కాకుండా అమలు చేసే సత్తా ఉందని స్పష్టీకరణ
2

రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ ప్రత్యేక ర్యాప్ సాంగ్



2

ఆయనకు స్వాగతం పలికే ఇతివృత్తంతో బీఆర్ఎస్ వినూత్న నిరసన
హామీలను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నిస్తూ ప్రత్యేకంగా ర్యాప్ సాంగ్
6 గ్యారంటీలు, ఎన్నికల హామీల అమలు పై పాట ద్వారా ప్రశ్నలు


2

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కాన్వాయ్‌కి ప్రమాదం.. ఆరుగురికి గాయాలు

కాన్వాయ్‌లోని కారును వెనుక నుంచి వేగంగా ఢీకొట్టిన లారీ
అదుపుతప్పి ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టిన ఫార్చ్యూనర్ వాహనం
పాదయాత్రలో నడుస్తుండటంతో సురక్షితంగా బయటపడ్డ తీన్మార్ మల్లన్న

నిమ్స్ పేషెంట్లకు టిమ్స్‌లో సర్జరీలు: మంత్రి రాజనర్సింహా ఆదేశం



పంజాగుట్ట నిమ్స్‌లో వెయిటింగ్ పేషెంట్లకు సనత్‌నగర్ టిమ్స్‌లో సర్జరీలు నిర్వహించాలని అధికారులను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఆదేశించారు. ఈ రెండు ఆసుపత్రుల సమన్వయంతో సర్జరీల వెయిటింగ్‌కు చెక్ పెట్టాలని వారికి స్పష్టం చేశారు. – మిగతా 2లో

కూకట్‌పల్లి ట్రక్ పార్క్ భూముల వేలానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ ధర్నా



3.15 ఎకరాల స్థలం వేలాన్ని నిరసిస్తూ స్థానికులతో కలిసి ఆందోళన
ధర్నాలో పాల్గొన్న హరీశ్ రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
నిరసనకు మద్దతు ప్రకటించిన వామపక్ష పార్టీలు
2

హైదరాబాద్‌లో పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ ఏర్పాటుకు ప్రతిపాదన

హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించి, ప్రజా రవాణాను మరింత మెరుగుపరిచే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. నగరంలో పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (పీఆర్‌టీఎస్) ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారు. గురువారం జరిగిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో ఈ ప్రాజెక్టుపై అధికారులకు ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. డిసెంబర్ నాటికి టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి, ఏడాదిలోగా తొలి దశను అందుబాటులోకి తీసుకురావాలని సీఎం గడువు విధించారు. ప్రస్తుతం ఉన్న మెట్రో రైలు వ్యవస్థకు అనుబంధంగా, చివరి గమ్యస్థానానికి (లాస్ట్ మైల్), స్వల్ప దూర ప్రయాణాలకు ఈ పీఆర్‌టీఎస్ ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. నగరం లోని ప్రధాన ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య కేంద్రాలు, పర్యాటక ప్రాంతాల మధ్య సులభమైన, వేగవంతమైన రాకపోకలను సాధ్యం చేయడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. ఈ వ్యవస్థతో ట్రాఫిక్ రద్దీ తగ్గడమే కాకుండా, కాలుష్యాన్ని కూడా నియంత్రించవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.

ప్రతిపాదిత కారిడార్లు ఇవే..

తొలి దశలో భాగంగా అధికారులు నాలుగు కీలక కారిడార్లను ప్రతిపాదించారు. ఒకటి: ఎల్బీ స్టేడియం నుంచి అంబేద్కర్ విగ్రహం, ఇందిరా పార్క్ లోయర్ ట్యాంక్ బండ్ మీదుగా రాణిగంజ్ బస్ స్టేషన్ వరకు. రెండు: అసెంబ్లీ మెట్రో స్టేషన్ నుంచి రవీంద్రభారతి, ఐమ్యాక్స్ మీదుగా బేగంపేట వరకు. మూడు: పశ్చి మ హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్‌లో కేపీహెచ్‌బీ మెట్రో స్టేషన్ నుంచి దుర్గం చెరువు, రహేజా మైండ్‌స్పేస్, బయోడైవర్సిటీ మెట్రో స్టేషన్ల వరకు. ముఖ్యంగా నిత్యం రద్దీగా ఉండే కేపీహెచ్‌బీ – మైండ్‌స్పేస్ మార్గాన్ని తక్షణమే చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టు కార్యకలా పాలకు మద్దతుగా నెక్లెస్ రోడ్ మరియు గచ్చిబౌలిలోని ఐకియా సమీపంలో ప్రత్యేక డిపోలతో కూడిన మల్టీ-లెవల్ పార్కింగ్ సము దాయాలను నిర్మించాలని కూడా ప్రతిపాదించారు. నగరంలో పెరుగుతున్న రవాణా అవసరాలను తీర్చేందు కు ఈ ప్రాజెక్టును వేగంగా ముందుకు తీసుకెళ్లాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది.

నిమ్స్ పేషెంట్లకు టిమ్స్‌లో సర్జరీలు: మంత్రి రాజనర్సింహ ఆదేశం

పంజాగుట్ట నిమ్స్‌లో వెయిటింగ్ పేషెంట్లకు సనత్‌నగర్ టిమ్స్‌లో సర్జరీలు నిర్వహించాలని అధికారులను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. ఈ రెండు ఆసుపత్రుల సమన్వయంతో సర్జరీల వెయిటింగ్‌కు చెక్ పెట్టాలని వారికి స్పష్టం చేశారు. శుక్రవారం సచివాలయంలో నిమ్స్‌లో అందుతున్న వైద్య సేవలపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. నిమ్స్‌లో పెరుగుతున్న పేషెంట్ల సంఖ్యకు అనుగుణంగా ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఆపరేషన్ థియేటర్ల కొరతతో సర్జరీల కోసం పేషెంట్లు నిరీక్షిస్తున్నట్లు సమాచారం అందిందని చెప్పారు. ఈ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నామని వివరించారు. సర్జరీల కోసం టిమ్స్‌లో అందుబాటులో ఉన్న అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లను వినియోగించాలని అధికారులకు స్పష్టం చేశారు. అందుకోసం వెంటనే టిమ్స్‌ను సందర్శించాలని నిమ్స్‌లోని వివిధ విభాగాల అధిపతులు (హెచ్‌వోడీలు)కు సూచించారు. అదనపు వైద్య పరికరాలు, సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని వివరించారు. టిమ్స్‌లో వైద్యుల నియామక ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని వారిని ఆదేశించారు. ఈ నియామకాలు పూర్తయ్యే వరకు టిమ్స్‌లో నిమ్స్ వైద్యుల సేవలు కొనసాగాలని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో నిమ్స్, టిమ్స్ వైద్యులతోపాటు ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మరో వైపు జూబ్లీహిల్స్ ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో గురువారం సీఎం రేవంత్ రెడ్డి వైద్యశాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నిమ్స్, టిమ్స్‌కు సంబంధించిన పలు అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి.. వివిధ శాఖల అధికారులతో కూలంకషంగా చర్చించారు.

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కాన్వాయ్‌కి ప్రమాదం.. ఆరుగురికి గాయాలు

తెలంగాణ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పాదయాత్రలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం అనాజిపురం వద్ద ఆయన కాన్వాయ్‌లోని వాహనాన్ని వెనుక నుంచి ఓ లారీ వేగంగా ఢీకొట్టింది. ఈ ఘటన సమయంలో మల్లన్న రోడ్డుపై నడుచు కుంటూ వెళుతుండటంతో ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు. మోత్కూరు నుంచి తిరుమలగిరి వైపు మల్లన్న పాదయాత్ర సాగుతున్న క్రమంలో ఈ సంఘటన జరిగింది. కాన్వాయ్‌లోని వాహనాన్ని వేగంగా వచ్చిన లారీ వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. దీంతో ఆ కారు అదుపు తప్పి, ఎదురుగా వస్తున్న మరో కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదం లో ఎదురుగా వస్తున్న కారులోని తిరుమలగిరికి చెందిన మేడబోయిన శ్రీనాథ్ , ఆయన భార్య చందనలకు తీవ్ర గాయాలయ్యాయి. వీరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. అదే కారులో ఉన్న వారి రెండేళ్ల కుమారుడు, డ్రైవర్ సురేష్‌లతో పాటు కాన్వాయ్ కారులోని డ్రైవర్ బన్నీ, మల్లన్న అనుచరుడు రంగన్న కూడా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, మల్లన్న బృందం సహాయక చర్యలు చేపట్టి క్షతగాత్రులను నార్కట్‌పల్లిలోని కామినేని ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

కూకట్‌పల్లి ట్రక్ పార్క్ భూముల వేలానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ ధర్నా

హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి ట్రక్ పార్క్ భూములను వేలం వేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించాయి. మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత హరీశ్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ నిరసనకు సీపీఐ, సీపీఎం పార్టీలు కూడా మద్దతు ప్రకటించాయి. కూకట్‌పల్లిలో ప్రజావసరాల కోసం కేటాయించిన 3.15 ఎకరాల ట్రక్ పార్క్ స్థలాన్ని ఈ నెల 27న ప్రభుత్వం వేలం వేసేందుకు సన్నాహాలు చేస్తుండటంతో ఈ నిరసన మొదలైంది. ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానందలతో కలిసి హరీశ్ రావు ట్రక్ పార్క్ స్థలాన్ని పరిశీలించి, స్థానిక ప్రజలతో మాట్లాడారు. భూముల వేలాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "ట్రక్ పార్క్ భూములు అమ్మితే ఊరుకోం. భూములు అమ్మడమే ప్రభుత్వ పనా? ఎక్కడ భూమి కనబడినా అమ్ముడేనా? రేవంత్ రెడ్డి పాలన కాకుండా.. రియల్ ఎస్టేట్ దందా చేస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇంచు భూమి కూడా అమ్మబోమని చెప్పారు. ఇప్పుడు భూములు అమ్మడమే పనిగా పెట్టుకున్నారు. కాప్రా, అమీన్‌పూర్‌లలో కూడా ప్రభుత్వ స్థలాలను విక్రయిస్తున్నారు" అని ఆయన మండిపడ్డారు. గతంలో 2013లోనూ ఇదే భూమిని విక్రయించేందుకు ప్రయత్నించినప్పుడు రాజకీయ పక్షాలన్నీ ఏకమై అడ్డుకున్నాయని నేతలు పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే స్థలాలను వ్యాపార ప్రయోజనాల కోసం అమ్మడం సరికాదని, ప్రభుత్వం వెంటనే ఈ వేలాన్ని విరమించుకోవాలని నేతలు డిమాండ్ చేశారు.

33 ఏళ్లుగా ఎన్విడియా సీఈఓగా ఉన్న జెన్సన్ హువాంగ్ రాజీనామా

33 ఏళ్లుగా ఎన్విడియా అంటే జెన్సన్ హువాంగ్, జెన్సన్ హువాంగ్ అంటే ఎన్విడియా అన్నట్లుగా సాగిన బంధానికి తెరపడింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) చిప్‌ల ప్రపంచాన్ని శాసిస్తున్న ఈ టెక్ దిగ్గజం వ్యవస్థాపకుడు, సీఈఓ జెన్సన్ హువాంగ్ (63) గురువారం ఉదయం తన పదవికి, బోర్డు సభ్యత్వానికి రాజీనామా చేశారు. కేవలం 40,000 డాలర్ల పెట్టుబడితో ఓ రెస్టారెంట్‌లో ప్రారంభమైన ఎన్విడియాను 4.5 ట్రిలియన్ డాలర్ల సామ్రాజ్యంగా మార్చిన ఆయన ఆకస్మిక నిష్క్రమణకు కంపెనీ ఎలాంటి కారణం చెప్పలేదు. కానీ, ఈ రాజీనామా వెనుక రెండు వారాలుగా బహిరంగంగా, అంతకు చాలా కాలంగా తెరవెనుక సాగుతున్న ఓ పెను తుఫాను ఉంది. ఓ వ్యక్తిగత అఫైర్, జాతీయ భద్రతకు సంబంధించిన గూఢచర్యం ఆరోపణలే ఈ అనూహ్య పరిణామాలకు దారితీశాయి.

డెన్నీస్ రెస్టారెంట్ నుంచి శిఖరాగ్రానికి..

జెన్సన్ హువాంగ్ ప్రస్థానం ఎందరికో ఆదర్శం. 1963లో తైపీలో పుట్టి, థాయ్‌లాండ్‌లో పెరిగి, అమెరికాకు వలస వెళ్లారు. కఠినమైన పరిస్థితుల్లో చదువుకుని, ఒరెగాన్ స్టేట్ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ పూర్తిచేశారు. 1993లో ఇద్దరు స్నేహితులతో కలిసి సిలికాన్ వ్యాలీలోని ఓ డెన్నీస్ రెస్టారెంట్‌లో 'సాధారణ కంప్యూటర్లు పరిష్కరించలేని సమస్యలను పరిష్కరించాలనే' లక్ష్యంతో ఎన్విడియాకు ప్రాణం పోశారు. వీడియో గేమ్స్ గ్రాఫిక్స్ కోసం వారు రూపొందించిన 'గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లు' (జీపీయూలు), అనూహ్యంగా చాట్‌జీపీటీ వంటి జనరేటివ్ ఏఐ టెక్నాలజీకి వెన్నెముకగా మారాయి. దీంతో ఎన్విడియా దశ తిరిగిపోయింది. డిమాండ్‌కు సరిపడా చిప్‌లను సరఫరా చేయలేనంత స్థాయికి కంపెనీ ఎదిగింది. తన బ్లాక్ లెదర్ జాకెట్, చేతిపై ఎన్విడియా లోగో పచ్చబొట్టుతో జెన్సన్ ఓ టెక్ ఐకాన్‌గా మారిపోయారు. ఫోర్బ్స్ ప్రకారం ఆయన సంపద సుమారు 160 బిలియన్ డాలర్లకు చేరింది.

రాజకీయాలతో పెరిగిన చిక్కులు..

చైనాకు అత్యాధునిక చిప్‌ల ఎగుమతిని నిరోధించేందుకు అమెరికా ప్రభుత్వం ఆంక్షలు విధించడంతో జెన్సన్ రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ఈ ఆంక్షలు అమెరికా పరిశ్రమను దెబ్బతీస్తాయని హెచ్చరించారు. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్షుడయ్యాక ఆయనతో సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకున్నారు. ట్రంప్ ప్రభుత్వానికి అనధికారిక ఏఐ సలహాదారుగా మారారు. ఫలితంగా, చైనాకు అధునాతన 200 చిప్‌లను విక్రయించడానికి ఎన్విడియాకు అనుమతి లభించింది. ఇది ఆయనకు పెద్ద విజయమైనా, చైనాపై కఠిన వైఖరిని కోరే రాజకీయ నాయకులకు ("చైనా హాక్స్") శత్రువుగా మార్చింది.

పతనానికి దారితీసిన ఆరోపణలు

ఈ నేపథ్యంలోనే జెన్సన్ హువాంగ్ జీవితంలో తుఫాను మొదలైంది. ఆయనకు ఆలిస్ హువాంగ్ అనే చైనా మహిళతో వివాహేతర సంబంధం ఉందని, ఆమె చైనా తరఫున గూఢచర్యం చేస్తోందని అమెరికా నిఘా వర్గాలు అనుమానించాయి. ఆమె పనిచేసిన సింగపూర్ ఆధారిత మెగాస్పీడ్ అనే సంస్థ, ఎన్విడియా చిప్‌లను నిబంధనలకు విరుద్ధంగా చైనా కంపెనీలకు తరలిస్తోందని వాణిజ్య శాఖ దర్యాప్తు ప్రారంభించింది. అక్టోబర్ 29న 'న్యూయార్క్ టైమ్స్' కథనంతో ఈ విషయం బయటకు పొక్కింది. నవంబర్ 8న జెన్సన్ తన భార్యను మోసం చేశానని అంగీకరిస్తూ ఉద్యోగులకు లేఖ రాశారు. ఆ వెంటనే ఎన్విడియా ఆయనపై అంతర్గత విచారణ ప్రారంభించింది. ఇదే సమయంలో కంపెనీలోని మరో మహిళా ఎగ్జిక్యూటివ్‌తోనూ ఆయనకు సంబంధం ఉందని మరో కథనం రావడంతో బోర్డు సమావేశమై ఆయన భవితవ్యంపై చర్చించింది. ఆయన స్థానంలో కంపెనీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ కోలెట్ క్రెస్ తాత్కాలిక సీఈఓగా బాధ్యతలు చేపట్టగా, పూర్తిస్థాయి సీఈఓ కోసం అన్వేషణ ప్రారంభమైంది.

రాహుల్ గాంధీ పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తప్పబట్టిన పొన్నం ప్రభాకర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై తెలంగాణ బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా స్పందించిన ఆయన, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ గురించి మాట్లాడే నైతిక అర్హత కేటీఆర్‌కు లేదంటూ ఘాటుగా బదులిచ్చారు. దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన ఘన చరిత్ర గాంధీ కుటుంబానిదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో నిరుద్యోగులను పూర్తిగా విస్మరించిం దని పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. "పదేళ్ల అధికారంలో ఉండి ఒక్క గ్రూప్-1 నోటిఫికేషన్ అయినా ఇచ్చారా?" అంటూ కేటీఆర్ పై మండి పడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రూప్-1 నోటిఫికేషన్ ఇవ్వడమే కాకుండా, పకడ్బందీగా పరీక్షలు కూడా నిర్వహించిందని వివరిం చారు. కాంగ్రెస్‌కు హామీలు ఇవ్వడమే కాదు.. వాటిని అమలు చేసే సత్తా కూడా ఉందని స్పష్టం చేశారు. అవినీతి గురించి కేటీఆర్ మాట్లాడటం వింతగా ఉందని మంత్రి ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఫార్ములా ఈ రేస్ వ్యవహారం, కాళేశ్వరం ప్రాజెక్టు, విద్యుత్ కొనుగోళ్లు, అసైన్డ్ భూముల కేటాయింపుల్లో జరిగిన అక్రమాలకు కేటీఆర్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నేరెళ్లలో దళితుల పై దాడులు, ఖమ్మంలో రైతులకు సంకెళ్లు వేయడం, మల్లన్నసాగర్ నిర్వాసితులపై లాఠీఛార్జ్ వంటి ఘటనలు బీఆర్ఎస్ పాలన వైఫల్యాలకు నిదర్శనాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు.

2026 ఆర్థిక సంవత్సరంలో అమెరికాలో రికార్డు స్థాయిలో వలసదారుల అరెస్టులు

అమెరికాలో వలసదారులపై ట్రంప్ ప్రభుత్వం అనుసరిస్తున్న కఠిన వైఖరి మరోసారి స్పష్టమైంది. 2026 ఆర్థిక సంవత్సరంలో 'ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్' (ఐసీఈ) ఏజెన్సీ చరిత్రలోనే అత్యధిక స్థాయిలో వలసదారులను దేశం నుంచి బహిష్కరించడంతో పాటు అరెస్టులు కూడా చేపట్టింది. ఈ మేరకు యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ అధికారికంగా గణాంకాలను విడుదల చేసింది. హోంల్యాండ్ సెక్యూరిటీ వివరాల ప్రకారం.. 2026 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 4,83,200 మందిని దేశం నుంచి బహిష్కరించారు. 'ఐస్' ఏజెన్సీ 23 ఏళ్ల చరిత్రలో ఇదే అత్యధికం. గత ఏడాది నమోదైన 4,42,640 బహిష్కరణల రికార్డును ఇది అధిగమించింది. ఇదే సమయంలో అరెస్టుల సంఖ్య కూడా రికార్డు స్థాయిలో 4,91,000 దాటింది. వీటిలో సుమారు 4,75,000 అడ్మినిస్ట్రేటివ్ అరెస్టులు కావడం గమనార్హం. ముఖ్యంగా ఆగస్టు 2026లో 50,925 మందిని అరెస్ట్ చేయగా, సెప్టెంబర్ నెలలో 48,000కు పైగా అరెస్టులు నమోదయ్యాయి. ట్రంప్ ప్రభుత్వం వలస విధానాలపై తీసుకున్న కఠిన చర్యల కారణంగానే ఈ రికార్డు స్థాయి అరెస్టులు, బహిష్కరణలు సాధ్యమయ్యాయని హోంల్యాండ్ సెక్యూరిటీ మంత్రి మార్క్‌వేన్ ముల్లిన్ తెలిపారు. గత ప్రభుత్వ హయాంలోని మూడు పూర్తి ఆర్థిక సంవత్సరాల్లో జరిగిన మొత్తం అరెస్టులు, బహిష్కరణల కంటే ఈ ఏడాది గణాంకాలే ఎక్కువగా ఉన్నాయని ఆయన నొక్కిచెప్పారు. ఈ ప్రకటన వెలువడటానికి కొద్ది రోజుల ముందు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, తమ ప్రభుత్వ వలస విధానాలు 'కొంత కఠినంగా ఉండవచ్చని' అంగీకరించారు. అయితే, చట్టవిరుద్ధంగా దేశంలోకి ప్రవేశించిన వారిని తొలగించే ప్రయత్నాలను ఆయన సమర్థించుకున్నారు. మరోవైపు, కాంగ్రెస్‌లో పట్టు పెంచుకుంటున్న డెమొక్రాట్లు ఈ పరిణామాలపై దృష్టి సారించారు. 'ఐస్' ఏజెన్సీ అనుసరిస్తున్న పద్ధతులు, కఠిన నిబంధనలపై సమీక్ష జరపాలని యోచిస్తున్నట్లు సూచనప్రాయంగా వెల్లడించారు. విడుదలైన డేటాలో దేశ సరిహద్దుల్లో పట్టుబడిన వారు, దేశ అంతర్గతంగా అరెస్ట్ అయిన వారి మధ్య స్పష్టమైన విభజన లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. దీంతో వలసదారులపై ప్రభుత్వ చర్యల పూర్తి స్వరూపంపై కొంత అస్పష్టత నెలకొంది.

రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ ప్రత్యేక ర్యాప్ సాంగ్

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటనకు వస్తున్న వేళ బీఆర్ఎస్ వినూత్న నిరసనకు తెరతీసింది. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నిస్తూ ప్రత్యేకంగా పంజాబీ శైలిలో ఓ ర్యాప్ సాంగ్‌ను విడుదల చేసింది. మహిళలకు నెలకు రూ.2,500 సాయం, రూ.4 వేల పింఛన్ సహా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలుపై నిలదీసింది. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే హామీలన్నీ నెరవేరుస్తామని చెప్పి ఇంతకాలం ఎందుకు జాప్యం చేస్తున్నారని పాట ద్వారా ప్రశ్నించింది. భారత్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు రాహుల్ గాంధీ శనివారం హైదరాబాద్‌కు రానున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు స్వాగతం పలికే ఇతివృత్తంతో బీఆర్ఎస్ ఈ పాటను రూపొందించింది. 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ వాటి ప్రస్తుత పరిస్థితి ఏంటో రాహుల్ వివరించాలని డిమాండ్ చేసింది. మరోవైపు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా రాహుల్ పర్యటనకు ముందు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో వివిధ వర్గాల ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేసినప్పుడు రాహుల్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ఉద్యోగాలు కోరుతూ నిరసన తెలిపిన విద్యార్థుల పై పోలీసుల చర్యలు, లగచర్లలో గిరిజన మహిళలపై దాడుల ఆరోపణలు జరిగినప్పుడు ఎందుకు రాలేదని నిలదీశారు. హైడ్రా కూల్చివేతలతో పేదల ఇళ్లు నేలమట్టమైనప్పుడు, కంచ గచ్చిబౌలి హెచ్‌సీయూ భూముల్లో వేలాది చెట్లను తొలగించినప్పుడు, జింకలు, నెమళ్లు సహా జీవవైవిధ్యానికి నష్టం జరిగినప్పుడు రాహుల్ మౌనంగా ఉన్నారని కేటీఆర్ ఆరోపించారు. కేబీఆర్ పార్కు విధ్వంసం జరుగుతున్నా పట్టించుకోలేదని విమర్శించారు. పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకోవడం ద్వారా రాజ్యాంగ ప్రక్రియలను అపహాస్యం చేశారని కేటీఆర్ ఆరోపించారు. "అసెంబ్లీ ముందు మహిళా ఎమ్మెల్యేల చీరలు లాగి దాడులు చేసిన ఘటనపైనా రాహుల్ స్పందించలేదు.

సంపాదకీయం

భారతీయ అస్తిత్వం.. 'బయటి మనిషి'



బహుశా, సమకాలీన భారత రాజకీయాలలో సోనియాగాంధీ వలే అవమానాలకు గురైన వ్యక్తి మరొకరు లేరేమో?! 1998లో ప్రజా జీవితంలోకి ప్రవేశించింది మొదలు, ఆమె నిరంతరం తీవ్ర విమర్శలకు గురయ్యారు. సోనియా రాజకీయాలపై కాకుండా, తన మూలాలకు వ్యతిరేకంగా ఆ విమర్శలు వెల్లువెత్తాయి. సోనియా జన్మతః ఇటలీ జాతీయురాలు. విమర్శకులు ఈ యాదృచ్ఛిక విషయాన్నే ఆమెకు పదేపదే గుర్తు చేశారు. ఒక విదేశీయురాలు భారతీయ అస్తిత్వానికి అనర్హురాలు అయినట్టుగా ఆమెను కించపరిచారు.ఈ కారణంగానే సోనియా తన ఆత్మకథాత్మక జ్ఞాపకాల సంపుటికి 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' అని పేరుపెట్టారు. అదొక అసాధారణ జీవితగాథ. ఇటలీలోని ఒక చిన్న పట్టణంలో పుట్టి పెరిగిన ఒక యువతి అంతిమంగా భారత జాతీయ కాంగ్రెస్‌కు అధినేత్రి కావడం అద్భుతం కాదూ? కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఆమె ఒక దశాబ్దకాలం పాటు నిస్సందేహంగా అత్యంత ప్రభావశీల రాజకీయ నాయకురాలిగా వెలుగొందారు. ఇటలీ జాతీయురాలు నుంచి భారతీయ పౌరురాలిగా సోనియా ప్రస్థానం ఊహకు అందని ఒక వింత జీవనయాత్ర. సోనియా 'బిలాంగింగ్'లోని కొన్ని కథలు ఇంతకుముందు విన్నవే. కేంబ్రిడ్జ్‌లోని ఒక గ్రీక్ రెస్టారెంట్‌లో రాజీవ్‌గాంధీ ఆమెకు పరిచయమయ్యారు. తొలిచూపులోనే ఇరువురి మధ్య ప్రేమ అంకురించింది. ఒక హిందీ సినిమా ప్రేమకథకు కావల్సిన అంశాలు అన్నీ ఆ ప్రేమోదయంలో ఉన్నాయి. ఈ కలయిక తమను ఎక్కడికి తీసుకువెళుతుందో ఆ యువ భారతీయ విద్యార్థినీ, ఇటాలియన్ అమ్మాయిగానీ ఊహించలేదు. ఇటలీలోని అర్బాసానో అనే చిన్న పట్టణం నుంచి అధికార ప్రభావాలకు నెలవైన లూట్యెన్స్ ఢిల్లీకి జరిగిన ప్రస్థానానికి సంబంధించిన సోనియా జ్ఞాపకాలు పాఠకులను సమ్మోహం చేస్తాయి. భారతీయ ఆహారం, దాని మసాలాలు, చీర కట్టుకోవడం, గృహ పనులలో పాల్గొనడం, భారతీయ పండుగల ఆచారాలు, ఆనందాలలో నిమగ్నమవడం మొదలైనవాటిని నేర్చుకోవడం ద్వారా సోనియా క్రమంగా భారత్‌ను తన సొంత దేశంగా చేసుకున్నారు. ఆమె తరచూ ఒంటరితనానికి గురయ్యేవారు. ఆత్మ సందేహాలు తలెత్తేవి. అయితే రాజీవ్‌తోను, ఆయన కుటుంబంతోను, వారి ద్వారా భారత్‌తో పెరిగిన ప్రగాఢ అనుబంధమూ ఆమె జీవితంలో వెలుగులను, ఎనలేని ఆనందానుభూతులను నింపింది.1984లో అత్తగారు ఇందిర, 1991లో భర్త రాజీవ్ హత్యలు సోనియా జీవితాన్ని పూర్తిగా మార్చివేశాయి. రాజీవ్ హత్య అనంతరం ఇటలీకి తిరిగివచ్చేయమని సోనియాను ఆమె తోబుట్టువు కోరింది. లేనిపక్షంలో ఆ కుటుంబంలో తరువాత హత్యకు గురయ్యేది సోనియానే అని ఆమె సోదరి భయపడింది. ఇది నిర్హేతుకమైన భయం కాదు. అయినప్పటికీ భారత్‌లోనే ఉండిపోయేందుకు సోనియా నిర్ణయించుకున్నారు. ఆమె భావోద్వేగ అనుబంధాలు ఇంకెంత మాత్రం పుట్టిన దేశంతో కాకుండా తనకు, తన పిల్లలకు నివాసమయిన భారత భూమితో పెనవేసుకుపోయాయి. బహుశా సోనియా ఆత్మకథలో అంతర్లీనంగా సాగే ప్రధాన సారాంశం ఇదే కావచ్చు: ఒక ప్రాంతంతో ఉండే అనుబంధం కేవలం వారసత్వంగా మాత్రమే రావాల్సిన అవసరం లేదు. అది ప్రేమ, వియోగం, విధేయత, మనం తీసుకునే నిర్ణయాల ద్వారా కూడా ఏర్పడుతుంది. వ్యక్తిగత ఆకాంక్షల వల్ల సోనియా రాజకీయాల్లోకి రాలేదు. నిజానికి రాజకీయవేత్తల పట్ల ఆమెకు సదభిప్రాయం కూడా లేదు. వారు కపటులు, డబ్బుకు అమ్ముడుపోయేవాళ్లని ఆమె అభిప్రాయపడేవారు. తమ తల్లి రాజకీయాల్లోకి వెళ్లడాన్ని ఆమె పిల్లలు రాహుల్, ప్రియాంక కూడా వ్యతిరేకించారు. ఒక విధ్యుక్తధర్మ భావనే ఆమెను రాజకీయాల్లో ప్రవేశించేందుకు పురిగొల్పింది. ప్రజా జీవితంలోకి ప్రవేశించేముందు ఆమె భగవద్గీతను చదివారు. రాజకీయాలు ఆమె గమ్యం కానేకావు. వాటిని ఒక బాధ్యతగా ఆమె భావించారు. ఈ దేశం పట్ల తనకొక కర్తవ్యం ఉన్నదని ఆమె విశ్వసించారు. ఆ కర్తవ్య పాలనకు ఆమె పూనుకున్నారు.

పాఠశాల బస్సుల భద్రతపై ప్రత్యే క తనిఖీలు నిర్వహించాలి

-డీటీఓ సంగ్యం నరేష్ కి 31వ వార్డు కౌన్సిలర్ వినతి.

తెహెల్కా న్యూస్ భువనగిరి 13-11-2026

భువనగిరి పట్టణ మరియు పరి సర గ్రామాల్లోని ప్రైవేట్ పాఠశా లలకు చెందిన బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి,విద్యార్థు ల భద్రతకు భరోసా కల్పించాలని కోరుతూ 31వ వార్డు కౌన్సిలర్ సుమయ్యా తబస్సుమ్ షఫీక్ అహ్మద్ జిల్లా రవాణా అధికారి ణూ సంగ్యం నరేష్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లా డుతూ..కొన్ని పాఠశాల బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్స్,అగ్నిమాపక పరికరాలు,అత్యవసరద్వారాలు వంటి భద్రతాసదుపాయాల విష యంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆందోళనలు ఉన్నాయని తెలి పారు. ప్రతి పాఠశాల బస్సుకు తప్పనిసరిగా ఫిట్‌నెస్ సర్టిఫికెట్, పర్మిట్,ఇన్సూరెన్స్ వంటి పత్రా లు సక్రమంగాఉండేలా అధికారు లు తనిఖీలు నిర్వహి ంచాలని కోరారు.అదేవిధంగా అర్హత కలిగి న డ్రైవర్లను మాత్రమే నియమిం చాలని,బస్సుల్లో పరిమితికి మిం చి విద్యార్థులను ఎక్కించుకోకుం డా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.గతంలో పాఠశాల బస్సు ల భద్రతా లోపాలు,డ్రైవర్ల నిర్ల క్ష్యం మరియు ట్రాఫిక్ నిబంధన ల ఉల్లంఘనల కారణంగా అనేక దుర్ఘటనలుచోటుచేసుకునిచిన్నా రుల ప్రాణాలు కోల్పోయిన సంద ర్భాలు ఉన్నాయని గుర్తుచేశారు ఇలాంటి విషాదకర ఘటనలు మరోసారి పునరావృతం కాకుం డా అధికారులు గత అనుభవా లను పరిగణనలోకి తీసుకుని ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ప్రమాదం జరిగిన తర్వాత స్పం దించడం కంటే ప్రమాదాలు జర గకుండా నిరంతర తనిఖీలు నిర్వహించడం ఎంతో ముఖ్యమ ని పేర్కొన్నారు. ముఖ్యంగా పాఠశాల బస్సులు రోడ్లపై ఎక్కడపడితే అక్కడ నిలి పి విద్యార్థులను ఎక్కించడం, దించడం చేయకూడదని,ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. రహదారికి ఒకవైపు సురక్షితమై న ప్రదేశంలో మాత్రమే బస్సుల ను నిలిపి విద్యార్థులను ఎక్కించ డం,దించడం చేయాలని,తద్వా రా పాదచారులకు,ఇతరవాహన దారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని పేర్కొ న్నారు. విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి



తావులేకుం డా రవాణా శాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించే పాఠ శాలలపై మోటారువాహన చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవా లని కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ మన్సూర్,బానోత్ సంతోష్,బానో త్ జ్యోతి, అనుషా, పావని, భార్గవ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

23వ వార్డు లో విద్యుత్ వెలుగులు

- ప్రమాదాలకు చెక్ ప్రజల భద్రతే లక్ష్యంగా కొత్త విద్యుత్ పోల్,లైటింగ్ కోసం కౌన్సిలర్ బర్రె పూజిత- బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఏర్పాట్లు.

తెహెల్కా న్యూస్ భువనగిరి 13-11-2026

పట్టణంలోని 23వ వార్డులో ప్రజల భద్రత,సౌకర్యాలే లక్ష్యం గా కౌన్సిలర్ బర్రె పూజిత-జహం గీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అభివృద్ధి పనులు చేపట్టారు. వార్డు పునర్విభజనకు ముందు 21వ వార్డు, ప్రస్తుత 23వ వార్డు మధ్యఉన్న కామునికంత,బ్రాహ్మ ణవాడ రహదారిలో ఎన్నో సం వత్సరాలుగా ప్రమాదకరంగా మారిన మూలమలుపు వద్ద వి ద్యుత్ కాంతులు లేక ప్రజలు ఇ బ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళల్లో చీకటితో ప్రమాదా లు జరిగే పరిస్థితిని గుర్తించి వి ద్యుత్ అధికారుల సహకారంతో నూతన విద్యుత్ పోల్,లైటింగ్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఇంద్రానగర్‌లో లూప్‌లైన్ వద్ద ఇంటికి అనుసం ధానంగా ఉన్న బంచ్ కేబుల్ మరియు సైడ్ హారం గాలులు వీచినప్పుడు ప్రమాదాలకు కార ణమయ్యే అవకాశం ఉండటం తో,సమస్యను గుర్తించి కొత్త వి ద్యుత్ లైన్ ఏర్పాటు చేసి ప్రమా దనివారణకు చర్యలు చేపట్టారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా,ప్రమాదాలకు ఆస్కా రం లేకుండాసురక్షితమైన విద్యు త్ సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రజల భద్రత,వార్డు



అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తు న్నట్లు కౌన్సిలర్ బర్రె పూజిత- జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ పేర్కొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యం.ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.

తెహెల్కా న్యూస్ భువనగిరి 13-11-2026

బొమ్మలరామారం మండలంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయక త్వం లోని ప్రజాపాలన ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన పెన్షన్ల పత్రాలను అర్హులైన లబ్ధి దారులకు తెలంగాణ రాష్ట్ర ప్ర భుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అందజేశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లా డుతూ...తెలంగాణలో ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నా యకత ్వంలోని కాంగ్రెస్ ప్రజాపా లన ప్రభుత్వం పనిచే స్తోందని అన్నారు.సమాజంలోని పేదలు, వృద్ధులు, వితంతువులు,దివ్యాం గులు,ఇతర అర్హులైనవారికి ఆర్థి క భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.పేద కుటుంబాలకు ఆసరా పెన్షన్లు ఎంతో



ఉపయోగకరంగా ఉంటా యని,ప్రతి నెలా అందే పెన్షన్‌తో వారి నిత్యావసర అవసరాలకు ఆర్థిక తోడ్పా టు లభిస్తుందని పేర్కొన్నారు. గతంలో ఇచ్చిన హామీలను ఒక్కొ క్కటిగా అమలు చేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిం చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.ఆలేరు నియోజ కవర్గ అభివృద్ధి తో పాటు ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని,అర్హు లైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథ కాలు అందేలాతన వంతు బాధ్య తగా పనిచేస్తానని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పష్టం చేశారు.

కాంగ్రెస్ వల్లనే పేదలకు పెన్షన్లు

-స్టేషన్‌ఘన్పూర్ ఎమ్మెల్యే కడియ శ్రీహరి

(జనగామ నవంబర్ 13 తెహెల్క న్యూస్ ప్రతినిధి సాగర్)

జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం పేద ప్రజల ఇబ్బందులను గమనించిన ప్రభుత్వం రాష్ట్రంలో నూతనంగా 4 లక్షల 50 వేల చేయూత పెన్షన్లు అందిస్తున్నదని, ఇది కేవలం కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యమైందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండల కేంద్రంలోని ఏ.ఎన్.ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన నూతన చేయూత పింఛన్ల అర్హత పత్రాలతో పాటు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎవరెన్ని రాజకీయ విమర్శలు చేసినా పేద ప్రజల సంక్షేమానికె కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. 19న 1000 మందికి పెన్షన్ డబ్బులు జమ జిల్లాలోని రఘునాథపల్లి మండలంలో 1000 మందికి చేయూత పెన్షన్లు ఇస్తున్నామని తెలిపారు. 5 రకాల పెన్షన్లను 19వ తేదీ ఇందిరా గాంధీ పుట్టిన రోజున లబ్ధిదారుల అకౌంట్లలో జమ చేయబో తున్నామని చెప్పారు. మండలంలో సంక్షేమ పథకాలకు కోటి రూపాయలు అందిస్తున్నామని అన్నారు.6 గ్యారంటీలు అమలు, దేశానికే రోల్ మోడల్ ప్రభుత్వం ఏర్పడిన 3 ఏళ్లలో 6 గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే అమలు అవుతున్నాయని, సంక్షేమ పథకాలలో దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్న రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఉచిత కరెంట్ తో పాటు సన్న వడ్లకు



బోనస్ కూడా ఇస్తున్నామని తెలిపారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉచిత కరెంట్ ఇచ్చారని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్ గా నిలుస్తుం దన్నారు. ఘన్‌పూర్ కు 5 వేల ఇందిరమ్మ ఇళ్లు రాష్ట్రంలో రెండు విడతల్లో 8 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని, స్టేషన్ ఘన్‌పూర్ నియోజ కవర్గానికి 2 విడతల్లో 5 వేల ఇళ్లు వచ్చాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో నియమ నిబంధనల మేరకు మంజూరు చేశామని చెప్పారు. గత 10 ఏళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్ రూం కూడా ఇవ్వలేదని విమర్శించారు. నియోజ కవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. 1600 కోట్లతో ఘన్‌పూర్ అభివృద్ధి 15 ఏళ్లుగా వెనుకబడిన స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి రేవంత్ రెడ్డిని ఒప్పించి 1600 కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు చేయించి పనులు చూపిస్తున్నాను అని పేర్కొన్నారు. దేవాదుల ప్రాజెక్టు నుంచి కాలువల ద్వారా చెరువులు, కుంటలు నింపి సాగునీరు అందిస్తున్నామన్నారు. 400 కోట్ల రూపా యల నిధులతో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి రోడ్డు పనులకు త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రార ంభిస్తామన్నారు.ఏ గ్రామంలో ఏ పని కావాలన్నా నేరుగా తనను సంప్రదించాలని కోరారు. గతంలో అవినీతి నిలయం, ఇప్పుడు అభివృద్ధి గతంలో ఈ నియోజకవర్గం పేరు చెబితేనే అవినీతి, అక్రమాలకు నిలయంగా ఉండేదని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు నియోజకవర్గ అభివృద్ధి కోసమే పనిచే స్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధా లయం అధ్యక్షుడు రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు గాదె మహేందర్ రెడ్డి, తహసిల్దార్ రాజేష్, ఎంపిడిఓ,జిల్లా, మండల నాయకులు, సర్పంచులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి రూ.85 లక్షలతో నూతన నిర్మాణ పనులకు శంకుస్థాపన

-ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

ఎల్.బి.నగర్, నవంబర్ 13, తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్‌లో త్రినేత్ర ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలో సుమారు రూ.85 లక్షల నిధులతో నూతన అంగన్వాడీ భవనం మరియు ప్రాథమిక పాఠశాలకు అదనపు గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొని నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. చిన్నారులకు అంగన్వాడీ స్థాయి నుంచే మెరుగైన వసతులు కల్పించడంతో పాటు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అదనపు తరగతి గదులను నిర్మించడం ద్వారా విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచవచ్చని పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,మనోజ్,సతీష్ చౌదరి,



మహేష్,శ్రీకాంత్ రెడ్డి,సంతోష్ రావు, నరేష్, రాజు యాదవ్, స్కూల్ ప్రిన్సిపాల్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల భూ పరిరక్షణకు జేఏసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

-పాఠశాల స్థలాన్ని ప్రభుత్వం నోటిఫై చేయాలి: జేఏసీ డిమాండ్

కుత్బుల్లాపూర్,:నవంబర్ 13: తెహెల్కా న్యూస్

ప్రగతి నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల భూ పరిరక్షణ కోసం ప్రగతి నగర్ జడ్.పి.హెచ్.ఎస్ జేఏసీ ఆధ్వర్యంలో నవంబర్ 13న మధ్యాహ్నం 3 గంటలకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, జేఏసీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ ఆల్విన్ చౌరస్తా మీదుగా వాసవి లేఅవుట్ వరకు సాగింది ఈ సందర్భంగా పాఠశాల స్థలాన్ని (1.06 ఎకరాలు) కాపాడాలని, పాఠశాల భూమిని ప్రభుత్వం అధికారికంగా నోటిఫై చేయాలని, పాఠశాల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పించాలని నినాదాలు చేశారు. పాఠశాల స్థలంపై వస్తున్న ఆక్రమణ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించి, ప్రభుత్వ పాఠశాల భూమిని పూర్తి స్థాయిలో పరిరక్షించాలని జేఏసీ డిమాండ్ చేసింది. ఈ ర్యాలీకి సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ పార్టీ మాజీ జనరల్ సెక్రటరీ భూపతిరెడ్డి మాట్లాడుతూ, పాఠశాల స్థలాన్ని కాపాడేందుకు తాము బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే, కార్యక్రమం చివరలో డీఈఓ వ్యవహరించిన తీరుపై విద్యార్థులు, తల్లిదండ్రులు, జేఏసీ నాయకులు తీవ్ర అసంతృప్తి, మనస్తాపం వ్యక్తం చేశారు. పాఠశాల స్థలాన్ని పరిరక్షించాల్సిన విద్యాశాఖ అధికారులు తగిన శ్రద్ధ చూపకపోవడం విచారకరమని జేఏసీ నాయకులు పేర్కొన్నారు.



పాఠశాల స్థలాన్ని ప్రభుత్వం అధికారికంగా నోటిఫై చేసి, పూర్తి స్థాయిలో పరిరక్షించే వరకు తమ పోరాటం ఆగదని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ ప్రగతి నగర్ జేఏసీ నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పేదల వైద్యానికి బీఆర్ఎస్ అండ: వీరారెడ్డి నరేందర్ రెడ్డి చేతుల మీదుగా సీఎంర్ఫ్ చెక్కుల అందజేత

కుత్బుల్లాపూర్ : నవంబర్ 13 :తెహెల్కా న్యూస్

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ చొరవతో 8 మంది లబ్ధిదారులకు రూ.3,08,000 విలువైన చెక్కుల పంపిణీ జీడిమెట్ల 132వ డివిజన్ పరిధిలోని నిరుపేద కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎల్పీ విప్ కేపీ. వివేకానంద్ చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంర్ఫ్) ద్వారా మంజూరైన రూ.3,08,000 (మూడు లక్షల ఎనిమిది వేల రూపాయలు) విలువైన 8 చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించి ఆపద సమయంలో అండగా నిలవడమే ప్రజాసేవలో ముఖ్యమైన లక్ష్యమని తెలిపారు. పేద



ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందేలా కృషి చేస్తున్న ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ లబ్ధిదారుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, సూదుల సంపత్ గౌడ్, ఎల్లా గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, కుంట వేణు, ఆటో బలరాం, గణేష్, రాజు యాదవ్, రమేష్ తదితరులు పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

చింతల్ భాగ్యరథి డిగ్రీ కళాశాలలో "నషా ముక్త యువ -- నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమం

కుత్బుల్లాపూర్ : నవంబర్ 13 : తెహెల్కా న్యూస్

మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలి -- వక్తల పిలుపు చింతల్ లోని భాగ్యరథి డిగ్రీ కళాశాలలో కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "నషా ముక్త యువ -- నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఎస్ఐ గంగాధర్, సామాజిక కార్యకర్త కుమార్ యాదవ్, కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ రాజ్ హాజరయ్యారు. వీరితో పాటు బీజేవైఎం నాయకులు మణి, నషా ముక్త్ భారత్ అభియాన్ వాలంటీర్ రేవంత్, కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ గంగాధర్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు, గంజాయికి మరియు ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్‌కు సంబంధించిన కేసులు, చట్టంలోని సెక్షన్లు, నేరాలకు విధించే శిక్షల గురించి విద్యార్థులకు వివరించారు. తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా మాదకద్రవ్యాలను విక్రయిస్తున్నా, వినియోగిస్తున్నా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. డ్రగ్స్ సమస్యపై ఎవరైనా నిర్భయంగా పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చని, సమాజంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ మరియు ఇతర అక్రమ కార్యకలాపాల నియంత్రణ కోసం ప్రత్యేకంగా ఈగల్ (ఈగల్) టీమ్ను ఏర్పాటు చేసిందని, ఈ బృందం మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేకంగా పనిచేస్తోందని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ రాజ్ మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితంలో ఎప్పటికీ మత్తు పదార్థాలకు అలవాటు పడకూడదని, తప్పుడు వ్యసనాల కారణంగా బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. ఒక విద్యార్థి చెడు అలవాట్లకు బానిసైతే ఆ ప్రభావం



కేవలం అతని జీవితంపైనే కాకుండా కుటుంబం మొత్తం మీద పడుతుందని తెలిపారు. తమ పిల్లలు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని తల్లిదండ్రులు ఎంతో ఆశతో ఎదురుచూస్తుంటారని, అలాంటి తల్లిదండ్రులకు బాధ కలిగించే నిర్ణయాలు తీసుకోవద్దని విద్యార్థులకు హితవు పలికారు. సామాజిక కార్యకర్త కుమార్ యాదవ్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల అక్రమ రవాణా, అంతర్జాతీయ డ్రగ్స్ మాఫియా కార్యకలాపాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అయితే ప్రభుత్వాల చర్యలతో పాటు సమాజంలో కూడా ప్రతి ఒక్కరిలో అవగాహన, అప్రమత్తత అవసరమని పేర్కొన్నారు. భారతదేశంలో యువతే అత్యంత పెద్ద బలం అని, యువత ఆరోగ్యంగా, క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా ఉంటేనే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. భారతదేశ యువత రేపటి దేశ భవిష్యత్తు మాత్రమే కాదు, దేశ రక్షణకు నిలిచే శక్తి కూడా అని, దేశానికి వ్యతిరేకంగా పనిచేసే శక్తులను ఎదుర్కొనే సత్తా యువతలో ఉండాలని తెలిపారు అలాంటి యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసై ఆరోగ్యాన్ని పాడుచేసుకుంటే వ్యక్తిగత జీవితంతో పాటు దేశ భవిష్యత్తు కూడా ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. తాత్కాలిక ఆనందం కోసం జీవితాన్ని, ఆరోగ్యాన్ని, కుటుంబ ఆశలను నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, చట్టపరమైన పరిణామాలు, ఆరోగ్యంపై వాటి ప్రభావం మరియు డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత బాధ్యత గురించి అవగాహన కల్పించడం జరిగింది. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి ఆరోగ్యకరమైన జీవితాన్ని నిర్మించుకోవాలి డ్రగ్స్ రహిత భారతదేశం కోసం ప్రతి యువకుడు ఉద్యమించాలి అనే సందేశంతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన భాగ్యరథి డిగ్రీ కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ నవీన్ రాజ్, అధ్యాపక బృందం మరియు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులందరికీ నిర్వాహకుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. డ్రగ్స్ రహిత యువతే వికసిత భారతదేశానికి పునాది.

గోకుల్ ప్లాట్స్‌లో ఘనంగా సదర్ సంబరాలు

-అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వేడుకలు

హైదరాబాద్, వసంత్ నగర్ తెహెల్కా న్యూస్:



గోకుల్ ప్లాట్స్‌లో సదర్ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు స్థానికులు, యాదవ సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. సదర్ ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేకంగా అలంకరించిన దున్నపోతులతో నిర్వహించిన విన్యాసాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. దున్నపోతుల విన్యాసాలను చూసేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. డప్పుల మోతలు, యువకుల సందడి, సంప్రదాయ కార్యక్రమాలతో గోకుల్ ప్లాట్స్ ప్రాంతం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో అజయ్ యాదవ్, వెంకట్ కె., కె. సురేష్, కె. శ్రీకాంత్, కె. వరుణ్, బి. సతీష్,ముఖ్య అతిథులుగా రవికుమార్ యాదవ్, మారబోయిన రవికుమార్ యాదవ్, హాజరయ్యారు ఇంకా ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ, ఎల్లేష్ యాదవ్, చైర్మన్ రఘునాథ్ యాదవ్, ప్రభాకర్ యాదవ్, బీజేపీ సీనియర్ నాయకులు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. సదర్ సంబరాలను విజయవంతంగా నిర్వహించడంతో నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు.

కులం కోసం సేవకుడిగా పనిచేస్తా: కొండ దేవయ్య పటేల్





హైదరాబాద్ : నవంబర్ 13 తెహెల్కా న్యూస్;

పదవులు ముఖ్యం కాదని, ప్రాణం ఉన్నంతవరకు కులం కోసం సేవకుడిగా పనిచేస్తానని తెలంగాణ మున్నూరు కాపు సంఘం (పటేల్స్) వ్యవస్థాపక అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ పేర్కొన్నారు.బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో యువజన విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి. రాజ్‌కుమార్, ఆర్వీ మహేందర్‌ల అధ్యక్షతన రాష్ట్ర ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. 'ఒకే కులం -- ఒకే సంఘం' నినాదంతో అందరూ ఏకమై సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. నూతన రాష్ట్ర కార్యవర్గ ఎన్నికను పారదర్శకంగా నిర్వహించేందుకు 9 మంది సభ్యులతో ఎన్నికల కమిటీ, 33 జిల్లాలకు సమన్వయకర్తలను నియమించాలని సమావేశంలో నిర్ణయించారు. 18 ఏళ్లు నిండిన అర్హులందరికీ సభ్యత్వం కల్పించి ఓటర్ల జాబితా తయారు చేస్తామని, త్వరలోనే పూర్తి ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రటరీ నరసింహారెడ్డి, నగర యువజన విభాగం అధ్యక్షులు ఎడ్ల విశాల్ పటేల్, ఉపాధ్యక్షులు తోట శ్రవణ్, ప్రొఫెసర్ పి. లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, బూడిద రాజేందర్, గుజ్జు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి నామస్మరణతో మారుమోగిన హిల్ కౌంటి (మైదాస్)



తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ నవంబర్ 13

కోలన్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి 24వ మహా పడిపూజ కార్యక్రమం శ్రీశ్రీశ్రీ మాన్యశ్రీ అరుణ్ గురు స్వామి కరకమలములచే కోలన్ నరసింహా రెడ్డి (లీడర్) స్వగృహమునందు విల్లా నంబర్ 90 హిల్ కౌంటి (మైదాస్) లో భజన జడల రమేష్ బృందం తో అంగరంగ వైభవంగా నిజాంపేట్ గ్రామం అయ్యప్ప స్వామి నామస్వరముతో మారుమోగింది. ఈ కార్యక్రమానికి పటాన్చెరు ఎమ్మెల్యే, స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కార్పొరేటర్లు, స్థానిక నాయకులు, లీడర్లు, ప్రజాప్రతినిధులు, అయ్యప్ప స్వామి భక్తులు, బంధుమిత్రులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాన్ని తిలకించి అయ్యప్ప స్వామి తీర్థ ప్రసాదాన్ని అన్న ప్రసాదాన్ని స్వీకరించి అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు అయినారు.

భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పిఎసిఎస్ కార్యాలయం ఎదుట నిరసన

తెహెల్కా న్యూస్ భువనగిరి 13-11-2026



భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షులు తాడూరి బాల శంకర్ పిఎసిఎస్ ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం ఎదుట నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపా ధ్యక్షు లు జాయినపల్లి శ్యాంసుందర్ రెడ్డి మాట్లా డుతూ.రిబ్బన్ కటిం గ్ తో ఎంతో ఆర్భాటంగా ప్రారం భించిన వడ్ల కొనుగోలు కేంద్రాలు ఇప్పటి వరకు రైతుల దగ్గర నుం డి వడ్లు కొనుగోలు చేయకపోవ డం సిగ్గుచేటనికాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే మాటల ప్రభుత్వం చేత ల ప్రభుత్వం కాదని రైతుల కళ్ళ ల్లో ఎక్కడ వడ్లు అక్కడ ఉండ డంవల్ల రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే వడ్లు కొనుగోలు ప్రారంభించి రైతులని ఆదుకోవాలని అన్నారు. పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం మాట్లాడుతూ. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిఎసిఎస్ సహకారఎన్ని కల నిర్వచకు ండానేచైర్మన్ ఎన్ను కొని నియంతల వ్యవహరిస్తూ రైతులను మోసం చేస్తున్న భువ నగిరి శాసనసభ్యులు వెంటనే రాజీనామా చేయాలని భారతీ య జనతా పార్టీ తరపునడిమాం డ్ చేస్తున్నాం. ఈ కార్యక్ర మంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వల్లప్ప అశో క్,పట్నం కపిల్,కౌన్సిలర్ బండా రు స్వర్ణల త,కొల్లోజు శ్రవణ,పట్ట ణ ప్రధాన కార్యదర్శులు రాళ్ల బండి కృష్ణ చారి,ఉడత భాస్కర్, కొలిచిలిమా మల్లికార్జున్,ఎంగి సాయి ప్రసాద్,నామోజు రాజు చారి,మామిరోజు పవన్,పెంట బోయిన నాగరాజు, గాయపాక పృథ్వి,ఎంగి ప్రేమలత,కానుకుం ట్ల రమేష్,కోళ్ల సుధాకర్,బొల్లా రం మధు,తదితరులు పాల్గొ న్నారు.


బంగారం ధరలు


manepally®
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES

24 kt	₹	1,37,350	10gms
22 kt	₹	1,25,900	10gms
SILVER	₹	1,84,900	1kg

Contact: 6309 111299 | 99120 10888

ఫాక్స్ సాగర్ చెరువు చుట్టూ పేద, మధ్యతరగతి ఇళ్లపై హైడ్రా దౌర్జన్యాలను ఖండిస్తున్నా: ఎంపీ ఈటల రాజేందర్

మల్కాజిగిరి తెహెల్కా న్యూస్:

ఫాక్స్ సాగర్ చెరువు చుట్టూ నివాసం ఉంటున్న పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లపై హైడ్రా పేరుతో జరుగుతున్న దౌర్జన్యాలు, కూల్చివేతలను తీవ్రంగా ఖండిస్తున్నామని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. బాధితుల ఆవేదనను స్వయంగా తెలుసుకునేందుకు బాధితుల పక్షాన నిలబడి మాట్లాడారు. 1995 నాటికే సర్వే నంబర్ 121లో 10 ఎకరాలు, 124,125,126లలో 22.5 ఎకరాలు కలిపి 32.5 ఎకరాలను ఆర్మూర్ వాసులు కొనుగోలు చేశారని తెలిపారు. అప్పట్లో దూలపల్లి, కొంపల్లి, మేడ్చల్, శామీర్‌పేట గ్రామపంచాయతీల పరిధిలో పెరిఫెరల్ ఏరియాగా ఉండేదని, గజం రూ.1000 నుంచి రూ.5000 వరకు పెట్టి కొన్నారని, గ్రామ పంచాయతీ లేఅవుట్లు, నిబంధనల ప్రకారమే కొను గోళ్లు జరిగాయని చెప్పారు. ఇక్కడ ఇళ్లు కట్టుకు న్నవారు, పిల్లల పెళ్లిళ్లకు కట్నం కింద ఇచ్చినవారు ఉన్నారని, 1995 నుంచి రెండు, మూడు సార్లు చేతులు మారిన ఆస్తులు ఇవని, LRS కూడా చెల్లించుకున్నారని, 2014 కంటే పూర్వం ఉన్న ఇళ్ల జోలికి రామని చెప్పి కూల్చడం దారుణమని అన్నారు. 406 ప్లాట్లలో 30-35 ఏళ్లుగా జీవిస్తున్న 406 మంది బాధితుల ఆక్రందనలు వింటే ప్రభుత్వ అరా చకం అర్థమవుతుందని అన్నారు. కోర్టు తీర్పులు, స్టేలను కూడా లెక్కచేయకుండా హైడ్రా కమిషనర్ రంగనాథ్ వ్యవహరిస్తున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకే ఇదంతా జరుగుతోందని విమర్శించారు. గతంలో చంద్రబాబు, వైఎస్ రాజ శేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్ ముఖ్య మంత్రులుగా పనిచేశారని, వారికి చట్టాలు తెలియదా అని ప్రశ్నించారు. చెరువులు బాగు చేయా లనుకుంటే కుత్బుల్లాపూర్‌లో చెరువులను కన్వర్షన్ చేసి పెద్ద కట్టడాలు కట్టిన వారి జోలికి వెళ్లే దమ్ముందా అని సవాల్ చేశారు. శాంతియుతంగా టెంట్ వేసి నిరసన తెలుపుతున్న బాధితులను బెదిరించడం, ప్రభుత్వ ఖజానా డబ్బులతో వేసిన



సిమెంట్ రోడ్లను జేసీబీలతో ధ్వంసం చేయడం నికృష్ట మనస్తత్వానికి నిదర్శనమని అన్నారు. ఫాక్స్ సాగర్ బాధితులకు అండగా చివరి వరకు పోరాడుతానని, దౌర్జన్యాలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు డి. గిరివర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి రాజిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు పి. సతీష్ సాగర్, నాయకులు సరిత రావు, మధు, ఆకుల శ్రీను, అశ్విన్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ రంగంలోనూ శుద్ధి జలాల వినియోగానికి శ్రీకారం - ఎంఎంసీలో తొలిసారి

హైదరాబాద్ తెహెల్కా న్యూస్:

తాగునీటి సంరక్షణలో భాగంగా జలమండలి డయల్-ఎ-గ్రీన్ ట్యాంకర్ కార్యక్రమాన్ని నిర్మాణ రంగానికి విస్తరించింది. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తొలిసారిగా నిర్మాణ పనులకు ఎస్టీపీల్లో టెర్షియరీ శుద్ధి చేసిన నీటిని వినియోగించే కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. వాసవి ఆనంద నిలయం నిర్మాణ ప్రాంగణంలో ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి గ్రీన్ వాటర్ ట్యాంకర్లను ప్రారంభించారు. స్వచ్ఛందంగా ముందుకొచ్చిన తొలి సంస్థగా వాసవి గ్రూప్ నిలిచింది. కమిషనర్ మాట్లాడుతూ వేసవిలో నీటి కొరత దృష్ట్యా నిర్మాణ పనులకు తాగునీరు, భూగర్భ జలాలకు బదులుగా శు ద్ధి జలాలనే వాడాలని, టౌన్ ప్లానింగ్ అధికారులు నిబంధనలు అమలు చేయాలని ఆదేశించారు. జలమండలి ఈడీ ఎస్. పంకజ మాట్లాడుతూ క్యూరింగ్, దుమ్ము నియంత్రణ, శుభ్రపరిచే పనులకు మాత్రమే శుద్ధి జలాలు వాడాలని సూచించారు. పర్య వేక్షణకు ఎంఎంసీ ఏసీపీలు, జలమండలి డీజీఎం లతో సంయుక్త బృందాలు ఏర్పాటు చేస్తున్నా మన్నా రు. సరూర్‌నగర్ 2.50 MLD, పటేల్ చెరువు 2.50 MLD, సఫిల్‌గూడ 0.60 MLD కలిపి రోజుకు 56 లక్షల లీటర్లు అందుబాటులో ఉన్నాయి. జల మండలి ఉచితంగా ఇస్తుందని, రవాణా ఖర్చులు మాత్రమే భరించాలని, వివరాలకు 155313కు కాల్ చేయా లని తెలిపారు.



తుమ్మలూరు ప్రధానోపాధ్యాయుడు సంబరాజు రవిప్రకాష్‌కు తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం

-తెలుగు సాహిత్య రంగంలో రాష్ట్రస్థాయి గుర్తింపు.. గ్రామానికి గర్వకారణమన్న ఎంఈఓ కాస్నా నాయక్

తెహెల్కా రంగారెడ్డి జిల్లా నవంబర్ 13ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:



తుమ్మలూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంబరాజు రవిప్రకాష్‌కు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుంచి జీవిత చరిత్ర విభాగంలో ప్రతిష్ఠాత్మక కీర్తి పురస్కారం లభించింది.తెలుగు సాహిత్య రంగంలో ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేయడం పట్ల మండల విద్యాధికారి (ఎంఈఓ) కాస్నా నాయక్,గ్రామస్తులు,విద్యార్థుల తల్లిదండ్రులు,పూర్వ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.తెలుగు సాహిత్యం ఐ ప్రత్యేక మక్కువతో కవిగా,రచయితగా గుర్తింపు పొందిన రవిప్రకాష్ తెలకపల్లి రామచం ద్రశాస్త్రి, కేశవపంతుల జీవిత చరిత్రలతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఆత్మకథలు,జీవిత చరిత్రలు, సంబరాజు శతకం తదితర రచనలు చేశారు. వేముగంటి నరసిం హాచార్యులు రచించిన తిక్కన కావ్యానికి,వానమామలై వరదాచార్యులు రచించిన రామాయణానికి వ్యాఖ్యానాలు కూడా అందించారు. గతంలో విశిష్ట కళారత్న,సాహితీ ప్రియ పురస్కా రాలను అందుకున్నారు.ఒకవైపు ఉపాధ్యా యుడిగా విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ,మరోవైపు తెలుగు సాహిత్య అభివృద్ధికి విశేష కృషి చేస్తూ రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందడం తుమ్మలూరు గ్రామానికి గర్వకారణమని ఎంఈఓ కాస్నా నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ కాస్నా నాయక్,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదం డ్రులు, మాజీ పాఠశాల చైర్మన్ మైబు,పూర్వ విద్యార్థి యాదగిరి తదితరులు సంబరాజు రవిప్రకాష్‌ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

ఘనంగా జాతీయ బాలల దినోత్సవ వేడుకలు

తెహెల్కా న్యూస్ నవంబర్ 13,నేరేడుచర్ల:

పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడు చర్లలో జాతీయ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వతంత్ర భారత తొలి ప్రధాని, భారతరత్న పండిట్ జవ హర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ప్రధానో పాధ్యాయులు బట్టు మధు, ఉపాధ్యాయులు, విద్యార్థులు చాచా నెహ్రూ చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా నెహ్రూ దేశ తొలి ప్రధానిగా పంచవర్ష ప్రణాళికల అమలు, అలీన విధానం వంటి భవిష్యత్ ప్రణాళికలతో దేశాన్ని అభివృద్ధి పథంలో



నడిపించిన దార్శనికుడని కొనియాడారు. అనం తరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకు న్నాయి. ప్రభుత్వం సరఫరా చేసిన డిక్షనరీలు,



డైరీలను విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

జేకే ఫెన్నర్ కార్మిక సంఘం ఎన్నికల్లో బీఆర్‌టీయూ ఘన విజయం

-13 ఓట్ల మెజారిటీతో విజయం సాధించిన బీఆర్‌టీయూ



పటాన్‌చెరు, నవంబర్ 12 తెహెల్కా న్యూస్:

జేకే ఫెన్నర్ పరిశ్రమలో నిర్వహించిన కార్మిక సంఘం ఎన్నికల్లో బీఆర్‌టీయూ 13 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించింది. కార్మికులు బీఆర్‌టీయూకు మద్దతు తెలపడంతో ఈ విజయం సాధ్య మైంది.ఈ సందర్భంగా బీఆర్‌టీయూ అధ్యక్షులు రాంబాబు యాదవ్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన కార్మికు లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని, మెరుగైన బోనస్, నాణ్యమైన క్యాంటీన్, ESI, PF ప్రయోజనాలు, మెరుగైన వేతనాలు సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ అందరినీ కలుపుకొని కార్మికుల అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడాలని ఆకాంక్షించారు. మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, తిరుపతి గౌడ్, నవీన్ కుమార్, శ్రీనివాస్, బి. యాదగిరి, జయకుమార్, వి.వి. రెడ్డి, కదిర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఆహ్వానం



తెహెల్కా న్యూస్ భువనగిరి 13-11-2026

వలిగొండ మండల వెంకటాపురం గ్రామంలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ఈ నెల 19వ తేదీ నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న స్వామివారి బ్రహ్మోత్సవాలకు భువనగిరి నియో జకవర్గ శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి దంపతులని ఆలయ చైర్మన్ తుమ్మల శ్రీనివాస్,ఈఓ వెంకట య్య మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే కి అందజేసి,ఉత్సవాలకు కుటుంబ సమే తంగా విచ్చేసి స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్చకులు,ఆ లయ పాలక మండలి సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

స్వర్ణగిరి దేవస్థానం లయన్స్ క్లబ్ భువనగిరి ఫోర్ట్ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో అల్పాహారం

తెహెల్కా న్యూస్ భువనగిరి 13-11-2026



స్వర్ణగిరి దేవస్థానం మరియు లయన్స్ క్లబ్ భువనగిరి ఫోర్ట్ వారి ఆధ్వర్యంలో భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అల్పా హారం పంపిణీ చేశారు. రోగులకు వారి తోట ిసహాయకులకు అల్పాహారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సేవా కార్యక్రమంలో 33వ వార్డు కౌన్సిలర్ నాకోటి నగేష్ మరియు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

బీబీనగర్ మండల ఎమ్మార్వో కార్యాలయంవద్ద కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతుల ధర్నా.



తెహెల్కా న్యూస్ భువనగిరి 13-11-2026

వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంట నే కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బీబీనగర్ మండల ఎమ్మార్వో కార్యాలయం ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి పాల్గొ ని రైతుల సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని,వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఆలస్యం చేయకుండా తక్షణమే ప్రారంభిం చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో బీజేపీ నాయకులు, కిసాన్ మోర్చా నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సోమేశ్వర స్వామి ఆలయంలో మహిళలు నాగేంద్ర స్వామికి పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు



తెహెల్కా న్యూస్భువనగిరి 13-11-2026

కార్తీక మాసం నాగుల చవితి పర్వదినం పురస్కరించుకొని శ్రీ పచ్చలకట్ట సోమేశ్వర స్వామి ఆలయంలో మహిళలు నాగేంద్ర స్వామికి పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆలయ కమిటీ చైర్మన్ కొల్లూరి రాజు మాట్లాడుతూ.. ఈకార్తీకమాసంలో వచ్చే నాగుల చవితి రోజుపచ్చల కట్ట సోమేశ్వ ర స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న నాగేంద్ర స్వామి వారికి పుట్టలో పాలుపోసి భక్తులుతమ తమ కోరికలు నెరవేరడానికి చాలా పర్వదినం అని అన్నారు. అలాగే పెళ్లి కానీ వారికి పెళ్లిళ్లు అవుతాయని వివాహం జరిగిన తర్వాత పిల్లలు కాని వారికి పిల్ల లు అవుతారని ఆచరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధా న పూజారి కప్పగంతుల నాగరా జ్ శర్మ, దర్గా,విజయేందర్,మహి ళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం, పడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్



కుత్బుల్లాపూర్ : నవంబర్ 13 : తెహెల్కా న్యూస్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి సర్కిల్ పరిధిలోని కొంపల్లిలో హరహరసుత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపి వివేకానంద్ పాల్గొన్నారు ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని హిల్ కౌంటీలో కోలన్ నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నిజాంపేట్‌లో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ : నవంబర్ 13 : తెహెల్కా న్యూస్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్‌లో అయ్యప్ప ఆలయ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమానికి కుత్బుల్లా పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నియోజకవర్గ ప్రజలందరూ ఆయురా రోగ్యాలతో, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వామి భక్తులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అలుగునూర్‌లో దీక్షా దివస్ సభకు సన్నాహాలు

- సభాస్థలి, పార్కింగ్ ఏర్పాట్లపై నేతలతో కలిసి గంగుల కమలాకర్ పరిశీలన.
- ఈ నెల 29న భారీ బహిరంగ సభ.. హాజరుకానున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.





తెహెల్కా న్యూస్ నవంబర్ 13 కరీంనగర్ ప్రతినిధి :

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 29న నిర్వహించనున్న దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయ వంతం చేసేందుకు పార్టీ నాయకత్వం సన్నాహాలు ముమ్మరం చేసింది. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా అలుగునూర్‌లో సభ నిర్వహించనున్న ప్రాంతాన్ని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి నేడు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ నరాదాసు లక్ష్మణ రావు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ మేయర్ సర్దార్ రవిందర్ సింగ్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, మానకొండూర్ మాజీ జడ్పిటీసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, కొత్తపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్,పలువురు బిఆర్ ఎస్ నాయకుల తో కలిసి సభాస్థలి పరిసరాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా సభ నిర్వహణకు అనువైన ప్రాంతం, వేదిక ఏర్పాటు, సభకు హాజరయ్యే నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ముఖ్యంగా సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో వాహనాల పార్కింగ్‌కు అనువైన స్థలాలను పరిశీలించారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా పార్కింగ్ ప్రాంతాల ఎంపిక, సభా ప్రాంగణానికి వచ్చే మార్గాలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై నాయకులు సమాలోచనలు జరిపారు. సభా వేదిక ఎక్కడ ఏర్పాటు చేస్తే ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుంది? పార్కింగ్‌ను ఏ ప్రాంతంలో ఏర్పాటు చేయాలి? సభకు వచ్చే వాహనాల రాకపోకలను ఎలా క్రమబద్ధీకరించాలి? అనే అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ నేతలు చర్చించారు. కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ముందస్తుగానే ప్రణాళికాబద్ధంగా చేపట్టేందుకు అవసరమైన అంశాలపై దృష్టి సారించారు.

- కేటీఆర్ రాకతో రాజకీయ ప్రాధాన్యత.

ఈ నెల 29న నిర్వహించనున్న దీక్షా దివస్ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. దీంతో అలుగునూర్‌లో నిర్వహించనున్న ఈ సభకు రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. కేటీఆర్ పర్యటన నేపథ్యంలో సభా ప్రాంగణం ఎంపిక మొదలుకొని పార్కింగ్, ఇతర ఏర్పాట్ల వరకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు పార్టీ ముఖ్య నాయకులు సమాయత్తమవుతున్నారు.దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయ వంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లను ముందుకు తీసుకెళ్లే దిశగా గంగుల కమలాకర్ నేతృత్వంలో నాయకులు సభాస్థలిని పరిశీలించారు.

హైదరాబాద్ పోలీస్ కమిషనర్ విసీ సజ్జనర్, అకస్మిక బదలీ సరి కాదు వెంటనే ఆపి వెయ్యాలి గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి

(వరంగల్ నవంబర్ 13 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)

హైదరాబాద్ పోలీస కమిషనర్ గా 14 నెలలకే బదిలీ చేయడం ప్రభుత్వం సరైన నిర్ణయం కాదని రాజనాల డిమాండ్ చేశారు 1996లో కడప పులివెందులలో ఫ్యాక్షనిస్టులను ఎదుర్కోవడంలో తనదైన శైలిలో ముద్రవేశారు జనగామలో ఐఏఎస్ఐ తీవ్రవాది వికారుద్దీన్ ఎన్కౌంటర్లో కీలకపాత్ర పోషించి మెదక్ ఫారెస్ట్ కర్ర స్మగ్లర్లు అంతం చేసి మంచి పేరున్న వి సి సజ్జనర్ 2007లో కాశిబుగ్గ ఒక బాలిక మర్డర్ అయినప్పుడు ఆ క్రిమినల్ నీ చేదించడంలో విజయం సాధించాడు 2008 వరంగల్ ఎస్పీగా ఉన్నప్పుడు కిడ్స్ కాలేజ్ చెందిన స్వప్న, ప్రశాంతి, యాసిడ్ దాడి కేసులో నిందితులను శ్రీనివాస్ సంజయ్ హరికృష్ణ లను శిక్షించి ప్రజలకు ఆడపిల్లలకు ధైర్యాన్ని కల్పించాడు ఆ ఎన్కౌంటర్ తో పోకిరిలు భయంతో ఇండ్లకే పరిమితమయ్యారు ఎన్నో సమస్యలను తన ఒంటివేలుతో పరిష్కరించిన విశ్వనాధ్ చిన్నప్ప సజ్జనార ని వరంగల్ ప్రజలు మరువలేరు గంజాయి, దొంగతనం, డ్రగ్స్ ,నక్సలైట్లను, ఎదుర్కొన్న వ్యక్తిగా ప్రజల్లో మంచి పేరు ఉన్న వ్యక్తిగా గుర్తింపు పొందారు ఆర్టీసీ ఎండిగా ఆర్టీసీ కార్మికులకు సరియైన న్యాయం చేసి ఆర్టీసీకి మంచి లాభాల్లో వచ్చే విధంగా కృషి చేసిన వ్యక్తి హైదరాబాద్ సిపిగా మహిళా రక్షణ చిన్న పిల్లల రక్షణ మరో జన్మ అనే కార్యక్రమాలు చనిపోయిన వారి అవయవాలను దానం చేయాలి అనే కార్యక్రమాన్ని చేపట్టిన వ్యక్తి ఆన్లైన్లో ,మోసాలు ,జాబు పేర్లతో మోసాలు, అధిక వడ్డీ మోసాలు ఎప్పటికప్పుడు ఎండబెట్ట నా వ్యక్తి హైదరాబాదులో ఆటో డ్రైవర్లకు వన్ మినిట్ ట్రాఫిక్ కార్యక్రమంతో ట్రాఫిక్ నియంత్రణ చేసిన వ్యక్తి హైదరాబాద్లో గణపతి నిమర్జనం శోభయాత్ర లాంటి ఎన్నో కార్యక్రమాలకు లాండ్ ఆర్డర్ తో ఎన్నో సభలను



ఆటంకం లేకుండా ట్రాఫిక్ అంతరాయం లేకుండా తనదైన శైలిలో సత్తా చూపిన వ్యక్తిగా విసి సర్జనార్ అటువంటి వ్యక్తిని అకస్మాత్తుగా బదిలీ సరైనది కాదని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి డిమాండ్ చేశారు

బాల శాస్త్రవేత్తల ప్రతిభకు పట్టం

-రాష్ట్రస్థాయికి కామారెడ్డి జిల్లా నుంచి ఏడు సైన్స్ ప్రాజెక్టులు ఎంపిక

(తెహెల్కా న్యూస్ నవంబర్ 13 కామారెడ్డి ప్రతినిధి):



బాల శాస్త్రవేత్తల వినూత్న ఆలోచనలు, పరిశోధనాత్మక ప్రతిభ వికసిత భారత్ నిర్మాణానికి దోహద పడాలని జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్ ఆకాంక్షించారు. కామారెడ్డి జిల్లా స్థాయి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ కార్యక్రమాన్ని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, ప్రతి అంశాన్ని ప్రశ్నిస్తూ పరిశోధనాత్మకంగా ఆలోచించాలని సూచించారు. నేటి సమాజంలో ఎదురవుతున్న సమస్యలకు వినూత్నమైన, సృజనాత్మక ఆలోచనలతో పరిష్కారాలను కనుగొనాలని పిలుపునిచ్చారు. జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరాంరెడ్డి మాట్లాడుతూ.. సైన్స్ సంబంధిత కార్యక్రమాల్లో కామారెడ్డి జిల్లా రాష్ట్రస్థాయిలో అగ్రగామిగా నిలవడానికి ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని కొనియాడారు. విద్యార్థులు నిరంతరం విజ్ఞానాన్ని పెంపొందిం చుకుంటూ దేశ అభివృద్ధికి తోడ్పడాలని, భవిష్యత్తులో గొప్ప శాస్త్ర వేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థా యికి ఏడు ప్రాజెక్టులు ఎంపిక జిల్లాస్థాయి ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఏడు ప్రాజెక్టులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులు, గైడ్ ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రాజెక్టుల వివరాలు:

1. స్మార్ట్ ఫ్లడ్ మానిటర్: సాయి కృతి -- ఎస్.పి.ఆర్. హైస్కూల్.
2. ఏబీసీస్ యాంటీబయోటిక్స్: ఈ. వెంకట గణేష్ -- జడ్పీహెచ్ఎస్ భిక్కనూర్ (బాలురు).
3. అగ్రి చిప్: కె. రూపశ్రీ -- టీజీఎస్డబ్ల్యూఆర్ఎస్ తాడ్వాయి.
4. సోలార్ మల్టీ సీడర్: సాత్విక్ గౌడ్ -- జడ్పీహెచ్ఎస్ పాల్వంచ.
5. మైక్రో ల్యాబ్ ఆన్ చిప్ అభివృద్ధి: జడ్పీహెచ్ఎస్ భిక్కనూర్ (బాలికలు).
6. గ్రాండ్‌మాస్ కిచెన్: ఎన్. మేఘన -- జడ్పీహెచ్ఎస్ ఎర్రపహాడ్.
7. ఫైవ్ ఆర్ఎస్: సాయి చరణ్, భువన్ -- జడ్పీహెచ్ఎస్ దేవునిపల్లి. పలువురు హాజరు ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ కోఆర్డినేటర్ కృష్ణకర్రావు, పాఠశాల ప్రిన్సిపల్ ప్రణీత, భౌతిక శాస్త్ర ఫోరం జిల్లా అధ్యక్షుడు ప్రతాపరెడ్డి, గణిత శాస్త్ర ఫోం ం జిల్లా అధ్యక్షుడు రామారావు, ప్రతినిధులు సత్య నారాయణ, వాసు, శ్రీనివాస్, మహిపాల్, తాడ్వాయి శ్రీనివాస్, గౌరీ, సుశీల, గైడ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బిజినెస్

రూ.1,410 లక్షల కోట్లు





ముంబై: భారతీయులు సారథ్యం వహిస్తున్న టాప్ గ్లోబల్ కంపెనీల మార్కెట్ విలువ రెండేళ్లలో 53 శాతం వృద్ధితో ఏకంగా 15 లక్షల కోట్ల డాలర్లకు (రూ.1,410 లక్షల కోట్లు లేదా రూ.14.10 కోట్ల కోట్లు) చేరుకుంది. కృత్రిమ మేధ (ఏఐ) టెక్నాలజీ బూమ్ ఇందుకు ప్రధాన కారణమని, 2024లో ఈ కంపెనీల మొత్తం మార్కెట్ విలువ 9.9 లక్షల కోట్ల డాలర్లుగా ఉందని గురువారం విడుదలైన 'హెచ్ఎ?సబీసీ హురున్ గ్లోబల్ ఇండియన్స్ లిస్ట్ 2026' నివేదిక వెల్లడించింది. ఈ జాబితాలో గూగుల్‌తో పాటు దాని మాతృసంస్థ ఆల్ఫాబెట్‌కు సారథ్యం వహిస్తున్న సుందర్ పిచాయ్ అగ్రస్థానంలో నిలిచారు. ఆల్ఫాబెట్ మార్కెట్ విలువ 4.2 లక్షల కోట్ల డాలర్లుగా నమోదైంది. కాగా, 2.6 లక్షల కోట్ల డాలర్ల మార్కెట్ విలువ కలిగిన మైక్రోసాఫ్ట్ చైర్మన్ సత్య నాదెళ్లకు రెండో స్థానం దక్కింది. మైక్రాన్ టెక్నాలజీ (1.4 లక్షల కోట్ల డాలర్లు)కి చెందిన సంజయ్ మెహ్రోత్రా మూడో స్థానంలో ఉన్నారు. ఈ జూన్ 25 నాటికి కంపెనీల మార్కెట్ విలువ ఆధారంగా ఈ లిస్ట్‌ను రూపొందించినట్లు, కనీసం 250 కోట్ల డాలర్ల మార్కెట్ విలువ కలిగిన సంస్థలను పరిగణనలోకి తీసుకున్నట్లు హురున్ తెలిపింది. భారత్‌కు వెలుపల ప్రధాన కార్యాలయాలు కలిగిన 200 కంపెనీలను నడిపిస్తున్న 236 మంది భారత సంతతి నాయకులకు ఇందులో చోటు దక్కింది. ఈ జాబితాలోని కంపెనీల్లో ప్రపంచవ్యాప్తంగా దాదాపు 53 లక్షల మంది పనిచేస్తున్నారని..

మైక్రోసాఫ్ట్ సేవల్లో అంతరాయం.. భారత విమానయాన రంగంలో గందరగోళం

ప్రపంచవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ సేవల్లో ఏర్పడిన అంతరాయం భారత విమానయాన సంస్థలపై ప్రభావం చూపింది. ముఖ్యంగా ఈమెయిల్ సపోర్ట్ సేవలపై దీని ప్రభావం పడటంతో పలు సంస్థలు ప్రయాణికులకు సూచనలు జారీ చేశాయి. అయితే, విమాన కార్యకలాపాలు, ఇతర కమ్యూనికేషన్ మార్గాలపై ఎటువంటి ప్రభావం లేదని స్పష్టం చేశాయి. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ఇండిగో ఓ ప్రకటన విడుదల చేసింది. మైక్రోసాఫ్ట్ సేవల అంతరాయం కారణంగా తమ ఈమెయిల్ సపోర్ట్ సర్వీసులకు ఇబ్బంది ఏర్పడిందని, ఈమెయిళ్లు స్వీకరించలేని పరిస్థితి నెలకొందని తెలిపింది. ప్రయాణికులు అత్యవసర సహాయం కోసం తమ వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్‌లోని '6ఇ స్కై' ద్వారా సంప్రదించాలని సూచించింది. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని, ప్రయాణికులు సహకరించాలని కోరింది. ఇదేవిధంగా.. ఆకాశ ఎయిర్ కూడా తమ ఈమెయిల్ సపోర్ట్ సేవల్లో జాప్యం జరుగుతోందని వెల్లడించింది. మైక్రోసాఫ్ట్ అంతరాయం వల్ల ఈమెయిళ్లు స్వీకరించడంలో సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొంది. తక్షణ సహాయం కోసం తమ 24/7 ఆకాశ కేర్ సెంటర్ నంబర్ 91 9606 112131కు కాల్ చేయాలని లేదా సోషల్ మీడియా ద్వారా సంప్రదించాలని ప్రయాణికులను కోరింది. మరోవైపు, ఎయిర్ ఇండియా ఈ మైక్రోసాఫ్ట్ అంతరాయాన్ని నిశితంగా గమనిస్తున్నామని, అయితే తమ విమాన



కార్యకలాపాలపై ఎలాంటి ప్రభావం లేదని స్పష్టం చేసింది. తమ కమ్యూనికేషన్ ఛానెళ్లన్నీ సజావుగా పనిచేస్తున్నాయని తెలిపింది. ముందుజాగ్రత్త చర్యగా, ఈమెయిళ్లను తాత్కాలికంగా వేరే మార్గానికి మళ్లించామని, దీనివల్ల ఎటువంటి సందేశమూ ఆగకుండా తమకు చేరుతోందని వివరించింది. ప్రతి ఈమెయిల్‌కు 24 గంటల్లోనే సమాధానం ఇస్తున్నామని పేర్కొంది.

ఎన్విడియా సీఈఓ రేసులో ముగ్గురు భారతీయ మూలాలున్న ప్రముఖులు.. రేసులో ఎవరెవరు?

ప్రపంచ టెక్నాలజీ రంగంలో కీలక సంస్థగా ఎదిగిన చిప్ తయారీ దిగ్గజం ఎన్విడియాకు తదుపరి సీఈఓ ఎవరనే దానిపై ఆసక్తి నెలకొంది. ప్రస్తుత సీఈఓ జెన్సన్ హువాంగ్ వైదొలగడంతో ఆయన స్థానంలో శాశ్వతంగా బాధ్యతలు చేపట్టే వ్యక్తి కోసం కంపెనీ బోర్డు అన్వేషణ ప్రారంభించింది. ఈ పోటీలో భారతీయ మూలాలున్న ముగ్గురు ప్రముఖుల పేర్లు వినిపిస్తున్నాయి. మైక్రాన్ టెక్నాలజీ సీఈఓ సంజయ్ మెహ్రోత్రా, పాలో ఆల్టో నెట్‌వర్క్స్ అధిపతి నికేష్ అరోరా, గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ పేర్లను పరిశీలిస్తున్నట్లు రాయిటర్స్ కథనం వెల్లడించింది. సంజయ్ మెహ్రోత్రా 2017 నుంచి మైక్రాన్ టెక్నాలజీకి సారథ్యం వహిస్తున్నారు. అంతకుముందు 1988లో శాన్‌డిస్క్ సంస్థను సహ వ్యవస్థాపకుడిగా ప్రారంభించి, తర్వాత దానికి సీఈఓగా పనిచేశారు. సెమీకండక్టర్ రంగంలో ఆయనకున్న అనుభవం, ఎన్విడియాతో మైక్రాన్‌కు ఉన్న వ్యాపార సంబంధాలు ఆయనకు కలిసిరావచ్చని భావిస్తున్నారు. నికేష్ అరోరా 2018 నుంచి సైబర్ సెక్యూరిటీ సంస్థ పాలో ఆల్టో నెట్‌వర్క్స్‌కు నాయకత్వం వహిస్తున్నారు. గతంలో సాఫ్ట్‌బ్యాంక్, గూగుల్‌లో కీలక బాధ్యతలు నిర్వహించారు. పెద్ద టెక్నాలజీ సంస్థలను నిర్వహించిన అనుభవం ఆయనకు బలంగా మారవచ్చని ఇన్వెస్టర్లు భావిస్తున్నట్లు ఎకనామిక్ టైమ్స్ కథనం పేర్కొంది. అయితే చిప్ తయారీ రంగంలో ఆయనకు ప్రత్యక్ష అనుభవం లేదు. థామస్ కురియన్ గూగుల్ క్లౌడ్ సీఈఓగా కొనసాగుతున్నారు. క్లౌడ్ మౌలిక సదుపాయాలు, ఎంటర్‌ప్రైజ్ సాఫ్ట్‌వేర్, కృత్రిమ మేధ సేవలను పర్యవేక్షిస్తున్నారు. పెద్ద స్థాయి టెక్నాలజీ కార్యకలాపాలను నిర్వహించడంలో, కార్పొరేట్ వినియోగదారులతో సంబంధాలు కొనసాగించడంలో ఆయనకు మంచి అనుభవం ఉంది. అయితే చిప్ డిజైన్‌లో ప్రత్యక్ష అనుభవం లేకపోవడం ప్రతికూలంగా మారవచ్చు. ఈ ముగ్గురితో పాటు ఎన్విడియా ప్రస్తుత



తాత్కాలిక సీఈఓ, సీఎఫ్ఓ కొలెట్ క్రెస్, సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఇయాన్ బక్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. క్రెస్ 2013 నుంచి ఎన్విడియాలో పనిచేస్తున్నారు. ఇయాన్ బక్ 2004లో సంస్థలో చేరి, గ్రాఫిక్స్ ప్రాసెసర్ల వినియోగాన్ని గేమింగ్ దాటి విస్తరించడంలో కీలకమైన 'కుడా' సాఫ్ట్‌వేర్ ప్లాట్‌ఫామ్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. ఆర్మ్ సీఈఓ రెనే హాస్, ఇంటెల్ మాజీ సీఈఓ పాట్ గెల్సింగర్, ఏఎండీ సీఈఓ లిసా సూ, మార్వెల్ టెక్నాలజీ సీఈఓ మ్యాట్ మర్ఫీ పేర్లు కూడా వినిపిస్తున్నాయి.

స్పోర్ట్స్

తనను ఔట్ చేసిన బౌలర్‌కు కోహ్లీ అరుదైన బహుమతి.. ఏమిచ్చాడంటే?

మైదానంలో ప్రత్యర్థులుగా తలపడినా.. ఆట ముగిశాక పరస్పరం గౌరవించుకోవడంలో టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీ ఎప్పుడూ ముందుంటాడు. న్యూజిలాండ్‌తో నాలుగో వన్డేలో భారత బ్యాటింగ్ పతనానికి కారణమైన కివీస్ పేసర్ మాట్ హెన్రీకి తన జెర్సీని బహుమతిగా ఇచ్చి మరోసారి క్రీడాస్ఫూర్తిని చాటాడు. మౌంట్ మాంగనూయిలోని బే ఓవల్ వేదికగా శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో హెన్రీ నిప్పులు చెరిగే బంతులతో భారత్‌ను దెబ్బతీశాడు. తన వన్డే కెరీర్‌లోనే అత్యుత్తమ గణాంకాలు నమోదు చేస్తూ 27 పరుగులిచ్చి 6 వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్‌లను డకౌట్ చేశాడు. వన్డేల్లో భారత్ తొలి 3 వికెట్లను పరుగులేమీ చేయకుండానే కోల్పోవడం ఇదే తొలిసారి. హెన్రీ బౌలింగ్‌లో నాలుగు బంతులాడి డకౌటైన కోహ్లీ.. మ్యాచ్ అనంతరం అతడిని అభినందించాడు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు అందుకున్న హెన్రీని కలిసి తన టీమిండియా జెర్సీని అందించాడు. ఇద్దరూ చిరునవ్వులు చిందిస్తూ మ్యాచ్ గురించి కాసేపు మాట్లాడుకున్నారు. కోహ్లీని హెన్రీ ఐదో బంతికి క్లీన్‌బౌల్డ్ చేశాడు. తొలుత బయటకు వెళ్లేలా బంతులు వేసిన అతడు.. ఆ తర్వాత లోపలికి దూసుకొచ్చే బంతితో కోహ్లీని బోల్తా కొట్టించాడు. అనంతరం శ్రేయస్ అయ్యర్‌ను రివ్యూ ద్వారా ఎల్బీడబ్ల్యూగా వెనక్కి పంపాడు. ఆ తర్వాత ఇషాన్ కిషన్ (27), అక్షర్ పటేల్



(21), నమన్ ధీర్ (21) కొంత పోరాడినా భారత్ లక్ష్యం దిశగా సాగలేకపోయింది. రెండోసారి బౌలింగ్‌కు వచ్చిన హెన్రీ మరో మూడు వికెట్లు పడగొట్టి న్యూజిలాండ్ భారీ విజయానికి బాటలు వేశాడు.

ఎవరూ కావాలని వికెట్ పారేసుకోలేదు: నాలుగో వన్డేలో ఘోరపరాజయంపై శ్రేయస్ కామెంట్స్



కొత్త బంతితో న్యూజిలాండ్ పేసర్ మ్యాట్ హెన్రీ కనబరిచిన అద్భుతమైన లైన్ అండ్ లెంగ్త్ మ్యాచ్ ఫలితాన్ని శాసించిందని భారత తాత్కాలిక కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ స్పష్టం చేశాడు. బే ఓవల్ వేదికగా జరిగిన నాలుగో వన్డేలో భారత జట్టు 89 పరుగులకే కుప్పకూలి, 244 పరుగుల భారీ తేడాతో పరాజయం పాలైన అనంతరం అయ్యర్ మాట్లాడారు. ప్రత్యర్థి బౌలర్ హెన్రీ అసాధారణ ప్రదర్శనను ప్రశంసించడంతో పాటు మ్యాచ్‌లో చోటుచేసుకున్న పరిణామాలను విశ్లేషించాడు. మ్యాచ్ అనంతరం జరిగిన ప్రెజెంటేషన్ కార్యక్రమంలో శ్రేయస్ అయ్యర్ మాట్లాడుతూ.. పిచ్ ప్రవర్తించిన తీరుపై కీలక వ్యాఖ్యలు చేశాడు. "మొదటి ఇన్నింగ్స్‌కు, రెండో ఇన్నింగ్స్‌కు మధ్య పిచ్ పరిస్థితుల్లో చాలా పెద్ద తేడా కనిపించింది. అయితే ఎవరికి దక్కాల్సిన గుర్తింపు వారికి కచ్చితంగా ఇవ్వాలి. హెన్రీ తొలి బంతి నుంచే సరైన ప్రదేశాల్లో బంతులు విసిరిన తీరు నిజంగా అద్భుతం. మొదటి ఇన్నింగ్స్‌లో కివీస్ బ్యాటర్లు బంతి పైకి లేస్తున్న సమయంలో కూడా చక్కగా షాట్లు ఆడారు. ఆ తర్వాత వారు 330కి పైగా పరుగులు చేయడంతో ఇది బ్యాటింగ్‌కు అనుకూలమైన వికెట్ అని మేము భావించాం. ఫీల్డింగ్‌లో ఒకట్రెండు క్యాచ్‌లు చేజారినప్పటికీ, ఆటలో అవి సహజమే" అని అయ్యర్ పేర్కొన్నాడు. లక్ష్య ఛేదనలో ఎదురైన ఇబ్బందుల గురించి చెబుతూ.. "తొలి ఇన్నింగ్స్ చూసిన తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌లో మేమంతా పూర్తి ఆత్మవిశ్వాసంతో ఉన్నాం.

ఖవాజా ఆరోపణలు శుద్ధ అబద్ధం.. అదంతా చెత్త వాగుడు: పాట్ కమిన్స్

ఆస్ట్రేలియా క్రికెట్‌ను ప్రపంచవ్యాప్తంగా అప్రతిష్ఠ పాలు చేసిన 'శాండ్‌పేపర్ గేట్' వివాదం మరోసారి భగ్గుమంది. రిటైర్డ్ క్రికెటర్ ఉస్మాన్ ఖవాజా తన ఆత్మకథలో చేసిన ఆరోపణలపై ఆ జట్టు కెప్టెన్ పాట్ కమిన్స్ తీవ్రస్థాయిలో మండిపడ్డాడు. బాల్ టాంపరింగ్ కుట్ర గురించి జట్టులోని అందరికీ తెలుసని ఖవాజా చెప్పడం నూటికి నూరు శాతం తప్పని, అదొక శుద్ధ అబద్ధమని కమిన్స్ స్పష్టం చేశాడు. 2018లో దక్షిణాఫ్రికాతో జరిగిన కేప్‌టౌన్ టెస్టులో బంతిని దెబ్బతీసేందుకు కొందరు ఆసీస్ ఆటగాళ్లు శాండ్‌పేపర్ వాడటం పెను దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై విచారణ జరిపిన క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ).. డేవిడ్ వార్నర్, స్టీవ్ స్మిత్, కామెరాన్ బాన్‌క్రాఫ్ట్‌లను మాత్రమే దోషులుగా తేల్చి, వారిపై నిషేధం విధించింది. అయితే, తాజాగా విడుదలైన తన ఆత్మకథలో ఖవాజా ఈ వివాదాన్ని మళ్లీ తెరపైకి తెచ్చాడు. బాల్ టాంపరింగ్ కుట్ర జట్టులోని అందరికీ, ముఖ్యంగా బౌలర్లకు కూడా తెలుసని ఆరోపించాడు.ఈ విషయమై తాజాగా మీడియా సమావేశంలో మాటాడిన కమిన్స్, ఖవాజా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించాడు. "మైదానంలోకి శాండ్‌పేపర్ తీసుకెళుతున్న



విషయం మాకు తెలుసని ఆయన అంటే, అది 100 శాతం తప్పు. ఈ మాట నేను గత ఎనిమిదేళ్లుగా చెబుతూనే ఉన్నాను. అంతకంటే తీవ్రంగా, ఈ కుట్రకు నేను, మరికొందరు సూత్రధారులమని ఆయన ఆరోపిస్తున్నారు. ఇది పూర్తిగా నిరాధారమైన చెత్త వాగుడు" అని కమిన్స్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఖవాజా వ్యాఖ్యలకు వార్నర్ మద్దతు తెలుపగా, అప్పటి కోచ్ డారెన్ లీమన్, బ్యాటింగ్ కోచ్ గ్రేమ్ హిక్‌తో పాటు మిచెల్ స్టార్క్ ఈ ఆరోపణలను ఖండించారు. ఖవాజా చాలా తేలికగా, బాధ్యతా రహితంగా తమ జీవితాలు, ప్రతిష్ఠతో ఆడుకుంటున్నారని కమిన్స్ ఆవేదన వ్యక్తం చేశాడు. "ఉస్మాన్ నా స్నేహితుడే కావచ్చు, కానీ స్నేహితులు ఒకరి ప్రతిష్ఠను ఇంత తేలికగా తీసుకోరు. ఆయన తన పుస్తకంలో నాపై, జట్టులోని అనేక మందిపై, ఆస్ట్రేలియా క్రికెట్‌పై నిందలు వేశారు" అని అన్నాడు.

అయ్యప్ప దయ వల్ల అందరం క్షేమంగా ఉన్నాం శేఖర్ మాస్టర్





టాలీవుడ్ ప్రముఖ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ ప్రయాణిస్తున్న కారుకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. ఈ దుర్ఘటనలో ఆయనతో పాటు కారులో ఉన్న మరో ముగ్గురు ఎలాంటి గాయాలు లేకుండా సుంక్షితంగా బయటపడ్డారు. మెగాస్టార్ చిరం జీవి నటిస్తున్న చిత్రం 'కాకా'లో ఒక పాటకు సంబంధించిన నైట్ షూటింగ్ ముగి ంచుకుని, శేఖర్ మాస్టర్ తన బృందంతో కలిసి కారులో తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. శంషాబాద్ సమీపంలోని ముచ్చింతల్ వద్దకు చేరు కోగానే... ఉదయం సుమారు 6 గంటల ప్రాంతంలో వెనుక నుంచి అతివేగంగా వచ్చిన పండ్ల లోడు లారీ వీరి కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు కారు వెనుక భాగం పూర్తిగా నుజ్జు నుజ్జయింది. అయితే, కారులోని శేఖర్ మాస్టర్‌తో పాటు ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులు క్షేమంగా బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చు కున్నారు. ఈ ప్రమాదంపై శేఖర్ మాస్టర్ ఒక వీడియో సందేశం ద్వారా స్పందిస్తూ... "కాకా సాంగ్ షూటింగ్ ని ముగించుకొని తిరిగి వస్తుంటే తెల్లవారుజామున 6 గంటలకు కారు యాక్సిడెంట్ కి గురైంది. కారు వెనక భాగం పూర్తిగా దెబ్బతింది. ఆ సమయంలో కారులో మేము నలుగురం ఉన్నాం.. అయ్యప్ప దయ వల్లే మాకు ఏమీ జరగలేదు. అందరూ నాకు ఏమైందో అని మెసేజ్ లు చేస్తున్నారు. నేను క్షేమంగా ఉన్నాను. మాతో పాటు ఉన్నవారు కూడా క్షేమంగా ఉన్నారు. ఈరోజు రాత్రికి కూడా షూటింగ్ ఉంది. దానికి బయల్దేరుతున్నాను" అని తెలిపారు. ఇటీవలే అయ్యప్ప స్వామి మాల ధరిం చిన శేఖర్ మాస్టర్.. స్వామివారి ఆశీస్సుల వల్లే ఇంతటి ప్రమాదం నుంచి సురక్షితంగా బయట పడ్డామని భావోద్వేగంతో వెల్లడించారు. తామంతా క్షేమంగా ఉన్నామని చెప్పడంతో అభిమానులు, సినీ ప్రముఖులు ఊపిరి పీల్చుకున్నారు.

అల్లు అర్జున్ భార్య స్నేహారెడ్డికి అరుదైన గౌరవం

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ భార్య, వ్యాపారవేత్త అల్లు స్నేహారెడ్డికి కళా, సాంస్కృతిక రంగాల్లో అరుదైన గౌరవం దక్కింది. ప్రతిష్టాత్మక 'బౌలీ ఆర్ట్ సంఘం' కల్చర్ అండ్ హెరిటేజ్ విభాగానికి ఫౌండింగ్ చైర్‌పర్సన్‌గా ఆమె నియమితులయ్యారు. భారతదేశంలోనే మొట్టమొదటి 'స్టెప్‌వెల్ ఆర్ట్ బినాలే'గా గుర్తింపు పొందిన ఈ ఉద్యమానికి ఆమె ప్రధాన సారథిగా వ్యవహరించనున్నారు. దక్కన్ ప్రాంతంలో, ముఖ్యంగా హైదరాబాద్ పరిసరాల్లో ఉన్న పురాతన మెట్ల బావుల (బావోలీలు) చారిత్రక, పర్యావరణ విశిష్టతను నేటి తరానికి చాటిచెప్పడమే ఈ సంస్థ ప్రధాన లక్ష్యం. 'ది రెయిన్‌వాటర్ ప్రాజెక్ట్'కు చెందిన కల్పనా రమేశ్, 'ఏక్ చిత్ర'కు చెందిన అన్నపూర్ణ మాదిపాడిగ సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. ఈ పురాతన బావులను కళా వేదికలుగా తీర్చిదిద్ది ప్రజల్లో అవగాహన పెంచేందుకు స్నేహారెడ్డిని ఈ ప్రాజెక్ట్ ముఖచిత్రంగా ఎంపిక చేశారు. ఈ క్రమంలో డిసెంబర్ 1వ తేదీ నుంచి జనవరి 10 వరకు దాదాపు 40 రోజుల పాటు భారీ స్థాయిలో బౌలీ ఆర్ట్ ఫెస్టివల్ నిర్వహించనున్నారు. బన్సీలాల్‌పేట్, గోల్కొండ, రాష్ట్రపతి నిలయం, ఫలక్‌నుమా తదితర 13కు పైగా చారిత్రక ప్రాంతాల్లో 200 మందికి పైగా కళాకారులతో ప్రదర్శనలు, చర్చలు ఏర్పాటు చేయనున్నారు.



కంగనా రనౌత్ 'స్కేరీ పిక్చర్' టైటిల్ పోస్టర్ విడుదల చేసిన రానా దగ్గుబాటి.. బాలీవుడ్ లో రవిబాబు ఎంట్రీ

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కంగనా రనౌత్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న హారర్ చిత్రం 'స్కేరీ పిక్చర్'. ఈ సినిమాకు సంబంధించిన టైటిల్ పోస్టర్‌ను ప్రముఖ నటుడు రానా దగ్గుబాటి ఈరోజు అధికారికంగా విడుదల చేశారు. సురేష్ ప్రొడక్షన్స్, ఫ్లయింగ్ ఫ్రాగ్స్, స్పిరిట్ మీడియా పతాకాలపై దగ్గుబాటి సురేష్ బాబు, రవిబాబు ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు. తెలుగులో 'అనసూయ', 'అవును' వంటి విభిన్నమైన హారర్ థ్రిల్లర్లతో మెప్పించిన దర్శకుడు రవిబాబు, ఈ సినిమా ద్వారా హిందీ చిత్రసీమలోకి దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్నారు. రానా దగ్గుబాటి తన సోషల్ మీడియా ఖాతా ద్వారా ఈ టైటిల్ పోస్టర్‌ను పంచుకుంటూ... "ఒక కొత్త వీడకల మొదలుకాబోతోంది" అని పేర్కొన్నారు. భారతదేశంలో హారర్ కథలకు మంచి ఆదరణ ఉందని, దేశంలోని విభిన్న ప్రాంతాల భయాలు, కథలను వెండితెరపైకి తెచ్చే దర్శకులకు సురేష్ ప్రొడక్షన్స్, స్పిరిట్ మీడియా ద్వారా నిరంతర మద్దతు అందిస్తామని రానా తెలిపారు. సైకలాజికల్, క్రీచర్, హారర్-కామెడీ వంటి అన్ని రకాల సబ్-జోనర్లను ప్రోత్సహించేలా ఒక ప్రత్యేక వ్యవస్థను నిర్మించడమే తమ లక్ష్యమని ఆయన వివరించారు. గతంలో 'రాజ్: ది మిస్టరీ కంటిన్యూస్', 'చంద్రముఖి 2' వంటి చిత్రాలలో నటించిన కంగనా రనౌత్, మరోసారి ఈ పూర్తి స్థాయి హారర్ చిత్రంతో ప్రేక్షకులను భయపెట్టేందుకు సిద్ధమవు తున్నారు. ఈ సినిమాను 2027లో థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం స్పష్టం చేసింది. పూర్తి తారాగణం, విడుదల తేదీకి సంబంధించిన ఇతర వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు.



ఇన్నాళ్లకు ఆ అదృష్టం లభించింది: రామ్ చరణ్

ప్రముఖ నటుడు రామ్ చరణ్ మహారాష్ట్రలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం షిర్డీ సాయిబాబాను దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నో ఏళ్ల తర్వాత బాబా దర్శనం లభించడం తనకు అమితమైన సంతోషాన్ని ఇచ్చిందని, తన చిరకాల కోరిక ఇప్పటికి నెరవేరిందని ఆయన పేర్కొన్నారు. దర్శనానంతరం ఐఏఎన్ఎస్ ప్రతినిధితో ప్రత్యేకంగా మాట్లాడిన రామ్ చరణ్, తన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. "అందరికీ నా నమస్కారాలు. బాబా ఆశీస్సులు తీసుకోవాలని చాలా కాలంగా కోరుకుంటున్నాను, ప్రార్థిస్తున్నాను. ఇన్నాళ్లకు నాకు ఆ అదృష్టం దక్కింది. ఇందుకు నేను ఎంతో కృతజ్ఞుడనై ఉన్నాను. నేను చాలా చిన్న వయసులో ఉన్నప్పుడు ఇక్కడికి వచ్చాను. మా కుటుంబంలో బాబా పూజలు, ఆయన జ్ఞాపకాలు ఎల్లప్పుడూ భాగంగానే ఉంటాయి. నాకు చక్కటి దర్శనం కల్పించిన ఆలయ సిబ్బందికి, నిర్వాహకులకు, నన్ను ఇక్కడికి తీసుకొచ్చిన మహేశ్ గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. మీ అంద రినీ కలవడం చాలా ఆనందంగా అనిపించింది. త్వరలోనే మళ్లీ బాబా దర్శనానికి వస్తానని ఆశిస్తున్నాను" అని రామ్ చరణ్ వివరించారు. ఇక రామ్ చరణ్ సినిమా ప్రాజెక్టుల విషయానికి వస్తే, ఆయన వరుస భారీ చిత్రాలతో బిజీగా ఉన్నారు. స్టార్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో రానున్న తాజా చిత్రం (వర్కింగ్ టైటిల్ 'ఆర్సీ17') చిత్రీకరణను ఆయన ఇటీవలే ప్రారంభించారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్ నవంబర్ 1న హైదరాబాద్‌లో అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలతో మొదలైంది. ఈ ముహూర్తపు వేడుకకు సంబంధించిన ప్రత్యేక వీడియోను నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ తమ అధికారిక సోషల్ మీడియా వేదికల్లో పంచుకుంది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మెగాస్టార్ చిరంజీవి ముహూర్తపు షాట్‌కు క్లాప్ కొట్టి, కొబ్బరికాయ కొట్టి సినిమా యూనిట్‌కు ఆశీస్సులు అందిం చారు. ఆ సమయంలో రామ్ చరణ్ తన తండ్రి చిరంజీవి పాదాలకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకోవడం, అనంతరం ఇద్దరూ ఆత్మీయంగా ఆలింగనం చేసుకోవడం అభిమా నులను విశేషంగా ఆకట్టుకుంది. 'రంగస్థలం' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత రామ్ చరణ్-సుకుమార్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com